A9 NEWS TELANGANA

మన తెలుగు దిన పత్రిక ప్రజా గళం

R.NO. T/TG/2026/0111/2018/1268

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక 13 గురువారం 07 మే 2026 పేజిలు :08 వెల:రూ.5/-

## బాడీ షేమింగ్



3 లో..

# మెట్రో ఫేజ్-2కు సీఎం విజ్ఞప్తి

- కేంద్ర మంత్రి ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి కీలక సమావేశం
- ఏడు కారిడార్లతో భారీ విస్తరణ ప్రణాళిక
- హైదరాబాద్ భవిష్యత్ రవాణాపై ప్రత్యేక దృష్టి



**ఢిల్లీ, మే 06 (మన ప్రజాగళం ప్రతినిధి):** హైదరాబాద్ నగర భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైలు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు తక్షణ ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కోరారు. ఢిల్లీలో జరిగిన ఈ కీలక సమావేశంలో మెట్రో ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ ప్రణాళికలపై సమగ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరం రోజురోజుకు విస్తరిస్తోందని, పెరుగుతున్న జనాభా, వాహన రద్దీ కారణంగా ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన, పర్యావరణహిత రవాణా సౌకర్యాలు అందించేందుకు మెట్రో విస్తరణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర ప్రాజెక్టు నివేదికను రూపొందించి కేంద్రానికి సమర్పించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ చేపట్టాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టుకు సుమారు రూ.38,595 కోట్ల వ్యయం అంచనా వేసినట్లు వెల్లడించారు. ఫేజ్-2 ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం సంయుక్త భాగస్వామ్యంతో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు త్వరితగతిన ఆమోదం లభిస్తే నగర రవాణా వ్యవస్థలో

మిగతా 2 లో..

## ప్రపంచ వేదికపై మోదీ
# దౌత్య వ్యూహం

- వియత్నాంతో సంబంధాల బలోపేతానికి కీలక నిర్ణయాలు
- వాణిజ్యం, భద్రత రంగాల్లో భారత్ కొత్త లక్ష్యాలు
- ప్రపంచ ఉద్రిక్త పరిస్థితులపై ప్రధాని స్పందన

**న్యూఢిల్లీ, మే-06 (మన ప్రజాగళం ప్రతినిధి):** ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతున్న సమయంలో భారత్ తన దౌత్య వ్యూహాలను మరింత బలోపేతం చేస్తోంది. ముఖ్యంగా ఆసియా ప్రాంతంలో వ్యూహాత్మక భాగస్వామ్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా వియత్నాంతో సంబంధాలను మరింత విస్తరించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ వియత్నాం అధ్యక్షుడు టో లామ్‌తో సమావేశం అనంతరం చేసిన ప్రకటనలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భారత్, వియత్నాం మధ్య వాణిజ్యాన్ని 2030 నాటికి 25 బిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలని



మిగతా 2 లో..

# బెంగాల్ సీఎం రేసులో అగ్నిమిత్ర పాల్

- మహిళా ముఖ్యమంత్రి దిశగా బీజేపీ ఆలోచనలు
- మమతకు కౌంటర్‌గా అగ్నిమిత్ర పేరు చర్చల్లోకి
- సీఎం పదవిపై ఉత్కంఠ పెంచుతున్న బెంగాల్ రాజకీయాలు

**కోల్‌కతా, మే-06 (మన ప్రజాగళం):** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవిపై ఉత్కంఠ మరింత పెరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీలో ఇప్పుడు సీఎం పదవి ఎవరికి దక్కనుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే సువేందు అధికారి, దిలీప్ జోషి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నప్పటికీ తాజాగా మహిళా నేత



మిగతా 2 లో..

# రాహుల్ అండతో విజయ్ మెజార్టీ వేట



**చెన్నై, మే-06 (మన ప్రజాగళం):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయాన్ని నమోదు చేసిన టీవీకే అధినేత విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు వేగంగా అడుగులు వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించడంతో టీవీకే శిబిరంలో ఉత్సాహం పెరిగింది. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ టీవీకేకు మద్దతు తెలపడం తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామంగా

మిగతా 2 లో..

## ఫీజుల దోపిడీపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

- నాణ్యమైన విద్య -- ఫీజుల నియంత్రణ రౌండ్ టేబుల్ సమావేశంలో కల్వకుంట్ల కవిత
- ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వ బాధ్యతేనని స్పష్టం
- మే నెలలోనే ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని డిమాండ్



**హైదరాబాద్, మే 06 (మన ప్రజాగళం):** హైదరాబాద్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన "నాణ్యమైన విద్య -- ఫీజుల నియంత్రణ" రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థ, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల పెంపు, ప్రభుత్వ బాధ్యతలపై ఆమె తీవ్ర

మిగతా 2 లో..

## మోదీ సభ విజయవంతానికి విస్తృత సన్నాహాలు

- మేధావులతో సమావేశమైన తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్
- మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి సభ
- తెలంగాణ ప్రజల్లో భారీ ఉత్సాహం కనిపిస్తోందన్న బీజేపీ నేతలు

**హైదరాబాద్, మే-06 (మన ప్రజాగళం):** గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించి తెలంగాణ బీజేపీ విస్తృత సన్నాహాలు చేపట్టింది. సభ ఏర్పాట్లలో భాగంగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ బుధవారం పలువురు మేధావులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సభ నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు సమాచారం. తెలంగాణలో అభివృద్ధి లక్ష్యాలతో కేంద్ర



మిగతా 2 లో..

## గవర్నర్‌ను కలిసిన టీవీకే అధినేత విజయ్..

- లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసిన విజయ్
- ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటూ ఆహ్వానం నేపథ్యంలో కలిసిన విజయ్
- నెహ్రూ స్టేడియంలో విజయ్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు



**చెన్నై, మే 6(మన ప్రజాగళం):** తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీవీకే పార్టీ అధినేత, ప్రముఖ నటుడు విజయ్ చెన్నైలోని లోక్ భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ను కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకున్న నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటూ గవర్నర్ కార్యాలయం ఆహ్వానం పంపింది. ఈ నేపథ్యంలో విజయ్ తనకు తగిన మెజారిటీ ఉందని నిరూపించేందుకు మద్దతు ఇస్తున్న

మిగతా 2 లో..

విలేఖరులు కావలెను...

విశేష ఆదరణతో దూసుకుపోతున్న తెలుగు దినపత్రిక "మన ప్రజాగళం" పత్రికలో పనిచేయుటకు రిపోర్టర్లు, మండలల్లా వారీగా.మరియు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫర్లు కావాలెను.

వివరాలకు సంప్రదించవలసిన పోన్ నెంబరు.

9390 875876

## రాబంధు రాజ్యం పోయి "రైతుబంధు కేసీఆర్ రాజ్యం" వస్తుంది

- రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది
- రైతు సంగ్రామ సదస్సులో కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- రైతులకు నాలుగు కీలక తీర్మానాలు ప్రకటించిన బీఆర్ఎస్
- రైతు డిక్లరేషన్‌పై ఆగ్రహం
- రైతు భరోసాపై కేటీఆర్ ప్రశ్నల వర్షం

**హనుమకొండ, మే 06 (మన ప్రజాగళం):** రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ నయవంచనకు బలికావద్దని, గుండె ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు సోదరులకు విజ్ఞప్తి చేశారు. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని, రెండేళ్లలో "రాబంధు రాజ్యం" పోయి "రైతుబంధు కేసీఆర్ రాజ్యం" వస్తుందని



మిగతా 2 లో..

## కేటీఆర్ వ్యాఖ్యలపై సీతక్క ఫైర్

- రైతుల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలకు ఎంతో తేడా
- అహంకార వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలని హెచ్చరిక

**హైదరాబాద్, మే 06 (మన ప్రజాగళం):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో స్పందించారు. రైతుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉందని ఆమె పేర్కొన్నారు. కేటీఆర్ తన అహంకారపూరిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు రుణమాఫీని నాలుగు విడతలుగా అమలు చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ఆ సమయంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని



మిగతా 2 లో..

# ప్రపంచ వేదికపై మోదీ దౌత్య వ్యూహం



(మొదటి పేజీ తరువాయి..)

లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు వేగంగా పెరుగుతున్నాయని, రానున్న సంవత్సరాల్లో మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, ఇంధనం, సముద్ర వాణిజ్యం, రక్షణ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత అత్యంత కీలకమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. సముద్ర మార్గాల స్వేచ్ఛ, అంతర్జాతీయ చట్టాల పరిరక్షణ విషయంలో భారత్ తన వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదని చెప్పారు. ప్రపంచ వాణిజ్యంలో కీలక పాత్ర పోషించే సముద్ర మార్గాల భద్రత కోసం భారత్, వియత్నాం కలిసి పనిచేస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రకటనకు అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రాధాన్యత ఏర్పడింది. మరోవైపు అరుదైన ఖనిజ వనరుల రంగంలో సహకారం పెంచేందుకు రెండు దేశాలు అంగీకరించాయి. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాలు, సాంకేతిక పరిశ్రమలకు కీలకంగా మారనున్న ఈ ఖనిజాల విషయంలో భారత్ దీర్ఘకాల వ్యూహంతో ముందుకు సాగుతున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడంలో వియత్నాం కీలక భాగస్వామిగా మారే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులపై కూడా ప్రధాని మోదీ స్పందించారు. ముఖ్యంగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు, దాడులపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో పౌరులు, మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. అమాయక ప్రజలపై దాడులు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కావని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి యుద్ధం కాకుండా సంభాషణ, దౌత్య మార్గాలే సరైనవని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలు శాంతి, స్థిరత్వాన్ని కాపాడేందుకు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ ఎప్పటికీ శాంతి, అభివృద్ధి, సహకారానికి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. ఇదిలావుండగా భారత్ అంతర్జాతీయ వేదికపై తన ప్రభావాన్ని మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, వియత్నాం వంటి దేశాలతో సంబంధాలను బలోపేతం చేస్తూ ఆసియా ప్రాంతంలో వ్యూహాత్మక సమతౌల్యాన్ని కాపాడాలని భారత్ ప్రయత్నిస్తోందని భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనిశ్చిత పరిస్థితుల్లో ఉండగా కొత్త వాణిజ్య భాగస్వామ్యాలు, సరఫరా వ్యవస్థల బలోపేతం అత్యంత అవసరమైందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వియత్నాంతో భారత్ కుదుర్చుకుంటున్న భాగస్వామ్యం భవిష్యత్తులో కీలక పాత్ర పోషించే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు. ప్రధాని మోదీ తాజా ప్రకటనలతో భారత్ అంతర్జాతీయ దౌత్యంలో మరింత చురుకైన పాత్ర పోషించబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రపంచ రాజకీయాలు వేగంగా మారుతున్న సమయంలో భారత్ తన ప్రయోజనాలను కాపాడుకుంటూనే ప్రపంచ స్థిరత్వానికి సహకరించే దిశగా ముందుకు సాగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మెట్రో ఫేజ్-2కు సీఎం విజ్ఞప్తి



(మొదటి పేజీ తరువాయి..)

విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం వెనుక ప్రధాన ఉద్దేశం మెట్రో విస్తరణ పనులను మరింత వేగవంతం చేయడమేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వ పరిధిలో ఉండటంతో ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ కార్యక్రమాలు సులభంగా అమలు చేయగలమని వివరించారు. భవిష్యత్ నగరాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆర్జీఐ విమానాశ్రయం నుంచి “భారత్ ఫ్యూచర్ సిటీ” వరకు మెట్రో ఫేజ్-3ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కూడా కేంద్రానికి ఇప్పటికే సమర్పించినట్లు తెలిపారు. భవిష్యత్‌లో హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మెట్రో నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. మెట్రో విస్తరణతో నగరంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు కాలుష్య నియంత్రణకు కూడా దోహదం అవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఐటీ కారిడార్లు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, నివాస ప్రాంతాలను అనుసంధానించే విధంగా మెట్రో మార్గాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె. శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారు ఎన్‌వీఎస్ రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ పూర్తయితే నగర ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రావడంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. మెట్రో నెట్‌వర్క్ విస్తరణ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని అధికారులు వెల్లడించారు.

# మోదీ సభ విజయవంతానికి విస్తృత సన్నాహాలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభ వేదిక కానుందని నేతలు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలికేందుకు తెలంగాణ ప్రజల్లో విశేషమైన ఉత్సాహం కనిపిస్తోందని ఎన్ రామచందర్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు హాజరుకానున్నారని వెల్లడించారు. “వికసిత తెలంగాణ” లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరువయ్యాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర సహకారం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు విస్తృతంగా పనిచేస్తున్నాయని బీజేపీ నాయకులు తెలిపారు. సభకు భారీ జనసందోహం తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు.

# బెంగాల్ సీఎం రేసులో అగ్నిమిత్ర పాల్

(మొదటి పేజీ తరువాయి..)

అగ్నిమిత్ర పాల్ పేరు కూడా బలంగా వినిపిస్తోంది. బీజేపీ మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే దిశగా ఆలోచిస్తోందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒకవేళ మహిళా ముఖ్యమంత్రిని ప్రకటించాలని పార్టీ నిర్ణయిస్తే అగ్నిమిత్ర పాల్ ముందువరుసలో ఉండే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మమతా బెనర్జీకి బలమైన ప్రత్యామ్నాయంగా అగ్నిమిత్రను నిలబెట్టాలన్న ఆలోచనలో బీజేపీ ఉన్నట్లు సమాచారం. తాజా ఎన్నికల్లో అసన్‌సోల్ దక్షిణ్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అగ్నిమిత్ర పాల్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. దాదాపు నలభై వేల ఓట్ల ఆధిక్యంతో ఆమె గెలవడం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రజల్లో మంచి గుర్తింపు ఉండటం, మహిళా నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవడం ఆమెకు కలిసొస్తున్న అంశాలుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అగ్నిమిత్ర పాల్ రాజకీయాల్లోకి రావడానికి ముందు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్‌గా గుర్తింపు పొందారు. అనంతరం బీజేపీలో చేరి చురుకుగా పనిచేశారు. 2019 నుంచి 2024 వరకు ఎంపీగా సేవలందించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించడం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారు. మరోవైపు బెంగాల్ బీజేపీ మే 9న కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఉంటుందని ఇప్పటికే ప్రకటించింది. దీంతో సీఎం పదవిపై ఉత్కంఠ మరింత పెరిగింది. అయితే ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న మమతా బెనర్జీ మాత్రం తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడి పెంచుతున్నాయి. ఇక సీఎం రేసులో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య పేరు కూడా వినిపిస్తోంది. అలాగే సువేందు అధికారి కూడా బలమైన అభ్యర్థిగా కొనసాగుతున్నారు. అయినప్పటికీ మహిళా నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆలోచన పార్టీ అధిష్టానంలో ఉంటే అగ్నిమిత్ర పాల్‌కు అవకాశాలు పెరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బెంగాల్ రాజకీయాల్లో మమతా బెనర్జీ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు బీజేపీ కొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. మహిళా నాయకురాలిని సీఎం అభ్యర్థిగా నిలబెట్టడం ద్వారా మహిళా ఓటర్లను మరింత ఆకర్షించాలని పార్టీ భావిస్తోందన్న చర్చ కూడా సాగుతోంది. ఇప్పుడు బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.ం

# గవర్నర్‌ను కలిసిన టీవీకే అధినేత విజయ్..

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యేల జాబితాతో కూడిన లేఖను గవర్నర్‌కు సమర్పించారు. ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియలో ఇది కీలక దశగా భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే-కాంగ్రెస్ కూటమి పోటీ చేసినప్పటికీ, టీవీకేకు పూర్తి మెజారిటీకి కొద్దిగా తక్కువ స్థానాలు రావడంతో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమవుతోంది.

# రాహుల్ అండతో విజయ్ మెజార్టీ వేట

(మొదటి పేజీ తరువాయి..)

మారింది. అయినప్పటికీ పూర్తి మెజార్టీ మాత్రం ఇంకా టీవీకేకు అందకపోవడంతో విజయ్ ఇతర పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కనీసం 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. తాజా ఎన్నికల్లో టీవీకే 108 స్థానాల్లో విజయం సాధించింది. అయితే విజయ్ రెండు నియోజకవర్గాల్లో గెలవడంతో ఒక స్థానానికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పార్టీ బలం 107కు తగ్గనుంది. అంతేకాకుండా అసెంబ్లీ స్పీకర్‌ను కూడా టీవీకే నుంచే ఎన్నుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశ్వాస పరీక్ష సమయంలో స్పీకర్ ఓటు వేయలేకపోవడంతో టీవీకే ప్రభావవంతమైన సంఖ్యా బలం 106కు పడిపోతుంది. దీంతో ప్రభుత్వం ఏర్పాటు కోసం ఇతర పార్టీల మద్దతు తప్పనిసరిగా మారింది. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ టీవీకేకు మద్దతు ప్రకటించడం విజయ్‌కు కొంత ఊరటనిచ్చింది. కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేల మద్దతు కలిస్తే టీవీకే బలం 111కు చేరుతుంది. అయినప్పటికీ మెజార్టీ మార్క్‌కు ఇంకా ఏడుగురు ఎమ్మెల్యేల మద్దతు అవసరమే. ఈ నేపథ్యంలో విజయ్ మరికొన్ని పార్టీల నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఏఐఏడీఎంకేలోని కొందరు ఎమ్మెల్యేలపై టీవీకే దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. టీవీకే ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ ఏఐఏడీఎంకే అధినేత ఎడప్పాడి కె. పళనిస్వామిని కలవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఏఐఏడీఎంకేకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు టీవీకేలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఈ పరిణామాలు నిజమైతే తమిళనాడు రాజకీయాల్లో పెద్ద మార్పులు చోటుచేసుకునే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిన ఏఐఏడీఎంకేలో చీలిక రావచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు ప్రజల్లో విజయ్‌కు వచ్చిన అపార మద్దతు రాజకీయ పార్టీలను ఆశ్చర్యానికి గురిచేసింది. సినీ నటుడిగా కోట్లాది అభిమానులను సంపాదించుకున్న విజయ్, తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే భారీ ప్రభావం చూపడం తమిళనాడు రాజకీయ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోనుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# రాబంధు రాజ్యం పోయి “రైతుబంధు కేసీఆర్ రాజ్యం” వస్తుంది



(మొదటి పేజీ తరువాయి..)

ధీమా వ్యక్తం చేశారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో పాల్గొన్న కేటీఆర్ రైతుల పక్షాన నాలుగు కీలక తీర్మానాలను ప్రకటించారు. కాంగ్రెస్ పాలనలో వెయ్యి మందికిపైగా రైతులు చనిపోయారని ఆరోపించిన కేటీఆర్, రోడ్డున పడిన ప్రతి రైతు కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ఇచ్చిన 34 హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అన్ని పంటలను ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.500 బోనస్‌తో కొనుగోలు చేయాలని, రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి కాని రైతులకు వెంటనే రుణ విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, రైతు బీమా పథకాలను పునరుద్ధరించాలని కోరారు. ఈ తీర్మానాలను కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. “ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వరంగల్ వచ్చి భద్రకాళి అమ్మవారి సాక్షిగా రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా వెళ్లి ఒక్క ఊరిలో అయినా రైతులందరికీ పూర్తి రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని కేటీఆర్ సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ “చారానా.. టోపీ బారానా”లా మారిందని ఎద్దేవా చేశారు. రుణమాఫీ పూర్తికాక రైతులు పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో దందాలు, కమీషన్లు, కొట్లాటలే కనిపిస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి 69 సార్లు ఢిల్లీకి వెళ్లినా రాష్ట్రానికి 69 పైసలు కూడా తీసుకురాలేదన్నారు. ఆయన “రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం” అంటూ సెటైర్లు వేశారు. ఢిల్లీకి వెళ్లి కప్పం కడుతున్నారని, రాష్ట్రంలో “రాహుల్ బంధు” నడుస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. రైతులకు ఇవ్వడానికి పైసలు లేవు కానీ రాహుల్ గాంధీకి మాత్రం మూటలు పంపుతున్నారని ఆరోపించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ రైతులకు బోగస్ పత్రం ఇచ్చి మోసం చేసిందన్నారు.

కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులను దేశంలోనే నంబర్‌వన్ స్థాయిలో నిలబెట్టామని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రైతు ప్రగతికి కేసీఆర్ అద్భుతమైన పథకాలు తీసుకొచ్చారని చెప్పారు. రైతుబంధు పథకాన్ని దేశంలోని పన్నెండు రాష్ట్రాలు అనుసరించాయని గుర్తుచేశారు. పదేళ్లలో రైతుల కోసం రూ.5 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేసిన నాయకుడు కేసీఆర్ మాత్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో పడేవని గుర్తుచేశారు. ఇప్పుడు సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం మాత్రమే ఒక్కసారి రైతు భరోసా ఇచ్చారని విమర్శించారు.

లక్సెట్టిపేట కొనుగోలు కేంద్రంలో గోడ కూలి నలుగురు రైతులు మరణించారని, ధాన్యం కొనుగోలు కోసం రైతులు వానల్లో, ఎండల్లో పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాత దుస్థితులు తిరిగి వస్తున్నాయని అన్నారు. రైతు డిక్లరేషన్ అమలు కోసం రైతులు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. “రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలి” అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి పిండం పెడితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. మక్కలు కొనకపోతే ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో రైతుల కోసం బీఆర్ఎస్ మళ్లీ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ హయాంలో అమలైన పథకాలను తిరిగి తీసుకొచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు

# ఫీజుల దోపిడీపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి..)




స్థాయిలో స్పందించారు. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల పెంపుపై ప్రభుత్వం స్పందించడం లేదని కవిత విమర్శించారు. కొన్ని పాఠశాలలు యాభై శాతం నుంచి నూట ఇరవై శాతం వరకు ఫీజులు పెంచినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మే నెలలోనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం ప్రభుత్వాల బాధ్యతేనని ఆమె స్పష్టం చేశారు. సమానత్వం, స్వేచ్ఛ, మానవ విలువలు విద్య ద్వారానే సాధ్యమని ప్రపంచం గుర్తించిందన్నారు. పిల్లల చదువు బాధ్యత కేవలం తల్లిదండ్రులదే కాదని, ప్రభుత్వం కూడా బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో నడుస్తున్నాయని కవిత ఆరోపించారు. రాజకీయ నాయకులకు చెందిన విద్యాసంస్థలే ఎక్కువగా ఉన్నాయని, విద్యను వ్యాపారంగా మార్చడం ఆందోళనకరమని అన్నారు. ఫీజుల దోపిడీకి తక్షణ పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో అరవై నాలుగు లక్షల మంది విద్యార్థుల్లో ఎక్కువ శాతం ప్రైవేట్ పాఠశాలల్లోనే చదువుతున్నారని ఆమె తెలిపారు. పిల్లలు బాగా చదువుకోవాలన్న తల్లిదండ్రుల బలహీనతను కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపారంగా మార్చుకున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేసి గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఈ ఏడాది నూట ఇరవై శాతం ఫీజులు పెంచడాన్ని కవిత తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న పాఠశాలలోనే ఇంత భారీగా ఫీజులు పెరగడం దౌర్భాగ్యమని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వేల కోట్ల రూపాయల మేర పేరుకుపోయాయని కవిత పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని బలహీనపరిచేలా తీసుకొచ్చిన జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్య, వైద్యం విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని ఆమె స్పష్టం చేశారు. తమిళనాడు తరహాలో ఫీజుల నియంత్రణకు శాశ్వత అథారిటీ ఏర్పాటు చేయాలని, లేదా గుజరాత్ మాదిరిగా ఫీజులకు పరిమితి విధించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. విద్య, వైద్యం అంశాల్లో ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కవిత కోరారు.

# కేటీఆర్ వ్యాఖ్యలపై సీతక్క ఫైర్

(మొదటి పేజీ తరువాయి..)



విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బాధిత రైతు కుటుంబాలకు భరోసా కల్పించిందని సీతక్క తెలిపారు. గత ప్రభుత్వం పంట బోనస్ హామీని అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బోనస్ అందిస్తోందని పేర్కొన్నారు. రైతు బంధు నిధుల విడుదలలో గతంలో తీవ్ర జాప్యం జరిగేదని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను విడుదల చేసి రైతులకు సహాయం అందించిందని వివరించారు. తాము ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నామని, ఫామ్ హౌస్‌లు లేదా విదేశీ పర్యటనలకే పరిమితం కాలేదని కేటీఆర్‌పై పరోక్ష విమర్శలు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన కమీషన్ల దందాల గురించి రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని అన్నారు. అటువంటి వారు ఇప్పుడు కమీషన్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సీతక్క వ్యాఖ్యానించారు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోకపోతే భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని కేటీఆర్‌ను హెచ్చరించారు.

మన ప్రజా గళం తెలుగు దిన పత్రిక


# సంపాదకీయం

# బాడీ షేమింగ్

**రూపం కంటే వ్యక్తిత్వానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం**

**శారీరక ఆకృతిపై వేధింపులు ఒక సామాజిక జాడ్యం**

**ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్న బాహ్య సౌందర్య ప్రాతిపదికలు**

**అంతరంగ సౌందర్యమే అసలైన మానవత్వపు గుర్తింపు**



నేటి సమాజంలో వ్యక్తిని అంచనా వేసే తీరు పూర్తిగా మారిపోయింది. ఒక మనిషి సామర్థ్యం, తెలివితేటల కంటే వారి శారీరక ఆకృతికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎవరైనా సన్నగా ఉన్నా, లావుగా ఉన్నా, పొట్టిగా ఉన్నా లేదా నల్లగా ఉన్నా వారిని విమర్శించడం ఒక సరదాగా మారిపోయింది. దీనినే మనం 'బాడీ షేమింగ్' అని పిలుస్తున్నాం. ఇది కేవలం సరదాగా చేసే వ్యాఖ్య మాత్రమే కాదు, అవతలి వ్యక్తి మానసిక స్థితిని దారుణంగా దెబ్బతీసే ఒక సామాజిక దాడి. ప్రతి మనిషి తన శరీర ఆకృతి పట్ల గర్వంగా ఉండే వాతావరణం నేడు కరువవుతోంది. సమాజంలో పెరిగిపోతున్న ఈ వివక్షకు ప్రధాన కారణం అందంపై మనకున్న తప్పుడు అంచనాలు. సినిమాల్లో, ప్రకటనల్లో చూపించే కృత్రిమ అందమే అసలైన అందమని చాలామంది భ్రమపడుతున్నారు. సన్నని నడుము, తెల్లని రంగు ఉంటేనే సమాజంలో గుర్తింపు లభిస్తుందనే భావన యువతలో వేళ్లూనుకుపోతోంది. ఈ క్రమంలో సహజసిద్ధమైన శారీరక మార్పులను కూడా వికారంగా చూడటం మొదలైంది. ప్రతి ఒక్కరి జన్యుపరమైన నిర్మాణం విభిన్నంగా ఉంటుందని, అందరూ ఒకేలా ఉండటం అసాధ్యమని గుర్తించడంలో మనం విఫలమవుతున్నాం.సోషల్ మీడియా ప్రభావం వల్ల బాడీ షేమింగ్ తీవ్రత మరింత పెరిగింది. ఇతరుల ఫోటోల కింద అసభ్యకరమైన కామెంట్లు చేయడం, వారి రూపాన్ని హేళన చేయడం నిత్యకృత్యంగా మారింది. దీనివల్ల బాధితులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి, ఆందోళనకు లోనవుతున్నారు. కొందరు ఈ వేధింపులను తట్టుకోలేక సమాజానికి దూరంగా ఉంటున్నారు. తమ శరీరం పట్ల తామే అసహ్యం పెంచుకుని ఆత్మన్యూనతా భావంతో కుంగిపోతున్నారు. ఇది కేవలం బాధితుడి వ్యక్తిగత సమస్య కాదు, ఒక ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇది పెద్ద అడ్డంకి. బాడీ షేమింగ్ వల్ల ఎదురయ్యే అతి పెద్ద ప్రమాదం 'ఈటింగ్ డిజార్డర్స్'. సన్నగా ఉండాలనే ఒత్తిడిలో చాలామంది సరైన ఆహారం తీసుకోకుండా అనారోగ్యాల పాలవుతున్నారు. మరికొందరు బరువు తగ్గడానికి ప్రమాదకరమైన మందులు, సప్లిమెంట్లు వాడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. శారీరక ఆరోగ్యం కంటే బాహ్య రూపం ముఖ్యం అనుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. ఆరోగ్యం అంటే బరువుతో సంబంధం లేని ఫిట్‌నెస్ అనే విషయాన్ని మర్చిపోతున్నారు. శరీరం ఇచ్చే సహకారాన్ని కాదని, అది ఎలా కనిపిస్తుందనే దానిపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు.నిజానికి మనిషి అసలైన అందం వారి వ్యక్తిత్వంలో ఉంటుంది. ఎదుటివారి పట్ల మనం చూపే కరుణ, గౌరవం, మన నడవడిక మనల్ని గొప్పవారిని చేస్తాయి. రూపం అనేది కాలక్రమేణా మారిపోయేది, కానీ వ్యక్తిత్వం శాశ్వతంగా నిలిచిపోయేది. చరిత్రలో ఎందరో మహానుభావులు తమ శారీరక ఆకృతితో సంబంధం లేకుండా ప్రపంచాన్ని ప్రభావితం చేశారు. వారి తెలివితేటలు, పట్టుదల వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాయి. మనం ఒక వ్యక్తిని కలిసినప్పుడు వారి ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలే తప్ప వారి బరువుకు లేదా రంగుకు కాదు.పాఠశాల స్థాయి నుండే పిల్లలకు బాడీ షేమింగ్ పట్ల అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరి శరీరం విశిష్టమైనదని, దేనితోనూ పోల్చకూడదని వారికి నేర్పించాలి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి. ఇతరుల శారీరక లోపాలను ఎత్తి చూపడం తప్పు అని చిన్నప్పుడే గ్రహిస్తే భవిష్యత్తులో వారు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారు. బాడీ పాజిటివిటీ (శరీర ఆకృతి పట్ల సానుకూలత) అనే అంశంపై తరచుగా చర్చలు జరగాలి. మనల్ని మనం ప్రేమించుకోవడం నేర్చుకున్నప్పుడే ఇతరులను కూడా గౌరవించగలం.ప్రకటనల సంస్థలు, సినీ పరిశ్రమ కూడా ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలి. కేవలం ఒకే రకమైన శరీర ఆకృతిని అందానికి ప్రామాణికంగా చూపడం మానుకోవాలి. సహజమైన చర్మ రంగులను, శారీరక మార్పులను అంగీకరించే విధంగా కంటెంట్ రూపొందించాలి. వైవిధ్యమే అందం అనే సూత్రాన్ని ప్రచారం చేయాలి. వాస్తవికతకు దగ్గరగా ఉండే పాత్రలను చూపడం ద్వారా సామాన్యుల్లో ఉండే ఆందోళనలను తగ్గించవచ్చు. అందం అనేది ఒక వ్యాపార వస్తువు కాకూడదు, అది ఒక వ్యక్తి ఆత్మగౌరవంతో ముడిపడి ఉండాలి. బాడీ షేమింగ్ బాధితులు కూడా ధైర్యంగా ఉండాలి. ఎవరో అన్న మాటల కోసం తమను తాము శిక్షించుకోకూడదు. మన శరీరం మనకు దేవుడిచ్చిన గొప్ప వరం, దానిని గౌరవించడం మన కనీస బాధ్యత. ఆరోగ్యంపై దృష్టి సారించాలి తప్ప ఇతరుల అంచనాల కోసం పాకులాడకూడదు. ఎవరైనా హేళన చేసినప్పుడు మౌనంగా ఉండకుండా గట్టిగా స్పందించాలి. స్వీయ ప్రేమే బాడీ షేమింగ్‌కు సరైన సమాధానం. ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, అది రూపంతో సంబంధం లేనిదని గుర్తించాలి.సమాజంలో మార్పు రావాలంటే మన ఆలోచనా ధోరణి మారాలి. ఒక వ్యక్తిని చూడగానే వారి రూపాన్ని కామెంట్ చేయడం మానుకోవాలి. సంభాషణలు కేవలం ఆరోగ్యకరమైన విషయాలపై, ఆలోచనలపై జరగాలి. సామాజిక మాధ్యమాల్లో కూడా సానుకూల వాతావరణాన్ని ప్రోత్సహించాలి. బాడీ షేమింగ్‌ను ఒక నేరంగా పరిగణించే స్థాయికి అవగాహన పెరగాలి. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో ఇతరుల మనోభావాలను గౌరవించేలా నడుచుకోవాలి. మనుషుల మధ్య అనుబంధాలు కేవలం బాహ్య ఆకర్షణపై ఆధారపడి ఉండకూడదు. ముగింపుగా చెప్పాలంటే బాడీ షేమింగ్ లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. రూపం అనేది కేవలం పైన ఉండే పొర మాత్రమే, అంతరంగమే అసలైన గని. మనుషులను వారి గుణగణాలను బట్టి అంచనా వేయడమే నాగరికత. ఈ మే 5న మనం తీసుకునే నిర్ణయం మన తోటి వారి పట్ల గౌరవపూర్వకంగా ఉండాలి. శరీరం ఆకృతితో పనిలేకుండా ప్రతి ప్రాణిని ప్రేమించడమే మానవత్వం. అందమైన మనసుతో ఆలోచిద్దాం, ఆత్మీయతతో కూడిన సమాజాన్ని నిర్మిద్దాం. ఆరోగ్యమే మహాభాగ్యం, ఆత్మవిశ్వాసమే మన కవచం.

# మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అహంకారపూరితం:

## ఆత్మకూరు మండల బీజేపీ నేతల ఆగ్రహం

**(మన ప్రజాగళం - ఆత్మకూరు):**

'జై శ్రీరామ్' నినాదంపై రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆత్మకూరు మండల బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. భగవంతుడి నామాన్ని పైసలతో పోల్చడం ఆమె అహంకారానికి నిదర్శనమని వారు ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.. కోట్లాది మంది ఆరాధ్య దైవమైన శ్రీరాముడి నామాన్ని కించపరిచేలా మాట్లాడటం దేవాదాయ శాఖ మంత్రిగా ఆమెకు తగదని అన్నారు. అభివృద్ధిని, భక్తిని ముడిపెట్టి రాజకీయం చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు.

**క్షమాపణ చెప్పాలని డిమాండ్:**

కేంద్రం నుండి నిధుల గురించి మాట్లాడే హక్కు మంత్రికి లేదని, రాజకీయ విమర్శలు చేయాలనుకుంటే నేరుగా చేయాలి తప్ప, దేవుడి నామాన్ని లాగడం సరికాదని వారు పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుని హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పదవుల్లో మాదిగలకు వివక్షా?

## ఆత్మకూరు మండల దళితుల ఆవేదన




**(మన ప్రజాగళం - ఆత్మకూరు):**

"కాంగ్రెస్ పార్టీ అంటే దళితులు.. దళితులు అంటే కాంగ్రెస్ పార్టీ" అనే నినాదం క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నప్పటికీ, పదవుల పంపిణీలో మాత్రం మాదిగ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆత్మకూరు మండల మేధావులు, రాజకీయ విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రకటించిన జిల్లా కమిటీల్లో ఆత్మకూరు మండలం నుండి 8 మందికి చోటు కల్పించినప్పటికీ, అందులో ఒక్క మాదిగ (ఎస్సీ) సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కూడా లేకపోవడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. జాతీయ జనగణన ప్రకారం అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గాన్ని కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నారా అని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా నిలిచే దళితులకు, నామినేటెడ్ పదవుల్లో ఎందుకు సమున్నత స్థానం కల్పించడం లేదని సోషల్ మీడియా వేదికగా చర్చలు సాగుతున్నాయి. పదవుల ఎంపికలో సీనియారిటీ, పార్టీ కోసం చేసిన కృషి ఏమైందని మండల నాయకత్వాన్ని నిలదీస్తున్నారు.?రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి గారు అన్ని వర్గాల వారికి సామాజిక సమీకరణాల ఆధారంగా అవకాశాలు కల్పిస్తుంటే, ఆత్మకూరు మండల నాయకత్వం మాత్రం దళితుల పేర్లను ఎందుకు సిఫార్సు చేయడం లేదని దళిత నేతలు వాపోతున్నారు. జనాభాలో మెజారిటీగా ఉన్న వర్గాన్ని అణిచివేయాలని చూడటం పార్టీకి నష్టం చేకూరుస్తుందని హెచ్చరిస్తున్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ఓట్లు మీకు చెల్లవా అని పత్రికా ముఖంగా ప్రశ్నిస్తూ, మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకపోతే భవిష్యత్తులో గట్టి నిరసన తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు సమున్నత స్థానం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# పసికందును అమ్మేసిన నర్సు

**- తల్లిని మోసం చేసి రూ.లక్షన్నరలకు నవజాత శిశువు విక్రయం**

**- మెదక్ జిల్లాలో అమానుష ఘటన కలకలం**

**- ఐదు రోజుల తర్వాత బతికే ఉందన్న విషయం తెలుసుకున్న తల్లి**



**మెదక్, మే 06 (మన ప్రజాగళం ప్రతినిధి):**

మెదక్ జిల్లాలో మానవత్వానికే మచ్చ తెచ్చే దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. పుట్టిన పసికందు చనిపోయిందని ఓ తల్లిని నమ్మించిన నర్సు, ఆ నవజాత శిశువును రహస్యంగా రూ.1.50 లక్షలకు విక్రయించిన ఘటన సంచలనం సృష్టించింది. ఈ అమానుష ఘటన బయటపడటంతో జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాపన్నపేట మండలం లక్ష్మీనగర్ తండాకు చెందిన నస్రా ఫాతిమా ప్రస్తుతం సికింద్రాబాద్ మౌలాలిలో నివసిస్తోంది. ఏడు నెలల గర్భిణిగా ఉన్న ఆమె ఇటీవల అత్తగారింటికి వెళ్లేందుకు మెదక్‌కు వచ్చింది. ఈ సమయంలో బస్టాండ్ వద్ద చేతిలో ఉన్న చిప్స్ ప్యాకెట్‌పై కోతులు దాడి చేయడంతో తీవ్ర భయానికి గురైంది. అక్కడున్న స్నేహితురాలు వెంటనే ఫాతిమాను సమీప ఆసుపత్రికి తరలించింది. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించగా ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న అక్తరీ బేగం అత్యంత దారుణంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వెలువడ్డాయి పుట్టిన పాప చనిపోయిందని ఫాతిమాను నమ్మించిన నర్సు, ఆమె దుఃఖంలో ఉండగానే శిశువును రహస్యంగా విక్రయించినట్లు సమాచారం. నర్సు మాటలను నమ్మిన బాధితురాలు కన్నీటి పర్యంతమై మూడు రోజుల తర్వాత ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లిపోయింది. కానీ ఐదు రోజుల తర్వాత ఓ వ్యక్తి ద్వారా తన పాప బతికే ఉందన్న సమాచారం ఫాతిమాకు చేరింది. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన ఆమె వెంటనే పోలీసులను ఆశ్రయించి నర్సుపై ఫిర్యాదు చేసింది.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. శిశువును ఎవరికీ విక్రయించారు?, ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరు ఉన్నారు?, ఆసుపత్రి సిబ్బంది పాత్ర ఉందా? అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది. పుట్టిన బిడ్డ కోసం తల్లి విలపిస్తుంటే, డబ్బుల కోసం పసికందును అమ్మేయడం అమానుషమని ప్రజలు మండిపడుతున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మంథనిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం

**- యువత నైపుణ్యాభివృద్ధితోనే తెలంగాణ ఆర్థిక ప్రగతి సాధ్యమన్న మంత్రి శ్రీధర్ బాబు**


**- టాస్క్ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతిక శిక్షణ**

**- డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ప్రత్యేక కోర్సులు**



**మంథని, మే 06 (మన ప్రజాగళం ప్రతినిధి):**

యువత నైపుణ్యాభివృద్ధితోనే తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగగలదని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంథనిలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంత్రి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలు పెంచాలనే లక్ష్యంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కేంద్రంలో డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మల్టీమీడియా, ఆడియో విజువల్ రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యాలు పెంపొందించే విధంగా ప్రత్యేక కోర్సులు రూపొందించినట్లు పేర్కొన్నారు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా కంట్రోల్ ఎస్ డేటా సెంటర్ సంస్థ సహకారంతో ఈ శిక్షణా కేంద్రాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం కుట్టు శిక్షణ కేంద్రాలు, గార్మెంట్స్ యూనిట్లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. గ్రామీణ యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు అందించడం ద్వారా వారిని ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువకుడు కష్టపడే మనస్తత్వాన్ని అలవరుచుకోవాలని సూచించారు. కష్టాలను ఎదుర్కొన్నప్పుడే విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. మంథని పట్టణానికి ఆధునిక సౌకర్యాలతో కూడిన శిక్షణా కేంద్రాలను తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, టాస్క్ చైర్మన్ నితిన్ కుమార్ రెడ్డి, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్ సంస్థ డైరెక్టర్ రాజీవ్ త్రివేది, ఏఎంసీ చైర్మన్ కె. వెంకన్న, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మన తెలుగు దిన పత్రిక ప్రజాగళం



# వైద్య ఆరోగ్యశాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

- త్వరలో ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఫలితాలు విడుదల
- విద్య, వైద్యం, మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం
- నారాయణఖేడ్‌లో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి, మే 06 (మన ప్రజాగళం ప్రతినిధి):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు పద్దెనిమిది వేల ఉద్యోగాల భర్తీ చేపట్టామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. మల్టీపర్పస్ ఏఎన్ఎంలు, నర్సింగ్ ఆఫీసర్ల నియామక ఫలితాలను అతి త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తొంభై తొమ్మిది రోజుల కార్యాచరణ అమలు కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాలసదనం నూతన భవనాన్ని మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ సురేష్ షెట్కర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్యం, మహిళా సాధికారత, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, బాలసదనాలను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వ నిధులతో పాటు సంస్థల సామాజిక బాధ్యత నిధులను వినియోగించి అభివృద్ధి చేస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల కోసం పక్కా భవనాల నిర్మాణం, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అంగన్వాడీల ద్వారా పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్య, ఆరోగ్య పరీక్షలు, రోగనిరోధక సేవలు ఉచితంగా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దివ్యాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ సంస్థల పరిశుభ్రత, ఆరోగ్య శిబిరాలు, పునరావాస కార్యక్రమాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశాలు వంటి అంశాలపై చేపడుతున్న చర్యలను అధికారులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సీడీపీవో సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# గోడలో శవం దాచిన ప్లంబర్ అరెస్ట్

- నాలుగు నెలల తర్వాత బయటపడిన నేరేడ్‌మెట్ హత్య కేసు
- భార్యను దూషించాడనే కోపంతో స్నేహితుడి హత్య
- గోడ కూల్చగా కుళ్లిపోయిన మృతదేహం వెలుగులోకి




**హైదరాబాద్, మే 06 (మన ప్రజాగళం ప్రతినిధి):** హైదరాబాద్ నేరేడ్‌మెట్‌లో సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. నాలుగు నెలల క్రితం హత్య చేసి మృతదేహాన్ని గోడలో దాచిన ప్లంబర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కొత్తగా అద్దెకు దిగిన కుటుంబానికి దుర్వాసన రావడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్ధిపేట జిల్లాకు చెందిన మల్లేశం ప్లంబర్‌గా పనిచేస్తూ నేరేడ్‌మెట్ జీకే కాలనీలో అద్దె గదిలో నివసిస్తున్నాడు. అయితే నాలుగు నెలలుగా అతను కనిపించకపోవడంతో ఇంటి యజమాని పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో ఆ గదిని మరో కుటుంబానికి అద్దెకు ఇచ్చాడు. కొత్తగా వచ్చిన కుటుంబ సభ్యులు గదిని శుభ్రం చేస్తుండగా వంటగది సమీపంలోని గోడ నుంచి తీవ్ర దుర్వాసన రావడాన్ని గుర్తించారు. విషయం ఇంటి యజమానికి చెప్పడంతో ఆయన పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని గోడను తొలగించగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం బయటపడింది. మొదట చనిపోయింది మల్లేశమేనని భావించిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. మృతుడు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వెంకటరాములు అని గుర్తించారు. అతడు దినసరి కూలీగా జీవనం సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు మల్లేశం కదలికలను సెల్‌ఫోన్ ఆధారంగా ట్రాక్ చేసి జూబ్లీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో మల్లేశం నేరాన్ని అంగీకరించాడు. గత ఏడాది డిసెంబర్‌లో పని దొరకక ఇద్దరూ కలిసి మద్యం సేవించారని, ఆ సమయంలో వెంకటరాములు తన భార్యపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో కోపోద్రిక్తుడై కర్రతో తలపై దాడి చేశానని ఒప్పుకున్నాడు.

వెంకటరాములు అక్కడికక్కడే మృతి చెందడంతో మల్లేశం సాక్ష్యాలు మాయం చేసేందుకు గదిలోనే ఇటుకలు, సిమెంట్‌తో గోడ కట్టి మృతదేహాన్ని దాచినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఇంటికి తాళం వేసి పరారైనట్లు వెల్లడించారు. మృతుడు వెంకటరాములు కుటుంబ సభ్యులతో దూరంగా ఉండేవాడని, అతని గల్లంతు గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదని పోలీసులు పేర్కొన్నారు. నిందితుడు మల్లేశంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

# ప్రత్యేక ప్రజా దర్బార్‌లో ప్రజల సమస్యల స్వీకరణ

- కొండాయి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం
- మంత్రి సీతక్కతో కలిసి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్
- గ్రామీణ, గిరిజన అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు





**ములుగు, మే 06 (మన ప్రజాగళం ప్రతినిధి):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామంలో ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి ములుగు జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. కొండాయి, దొడ్ల, మల్యాల, దొడ్ల కొత్తూరు, గోవిందరాజుల కాలనీ గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, రహదారులు, భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, గిరిజన అభివృద్ధికి సంబంధించిన వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా అధికారులు నేరుగా గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవడం వల్ల పరిష్కార ప్రక్రియ వేగవంతమవుతోందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆకతాయిల ఆటకట్టించిన మహిళా సీపీ

- సాధారణ మహిళగా బస్టాండ్‌లో నిలబడ్డ మల్కాజిగిరి సీపీ సుమతి
- అర్ధరాత్రి ప్రత్యేక ఆపరేషన్‌తో పోకిరీల అసలు రంగు బయటపెట్టడం
- యువకులను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు




**హైదరాబాద్, మే-06 (మన ప్రజాగళం ప్రతినిధి):** మహిళల భద్రత కోసం మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి స్వయంగా రంగంలోకి దిగారు. ఇటీవలే మల్కాజిగిరి సీపీగా బాధ్యతలు చేపట్టిన ఆమె బుధవారం అర్ధరాత్రి కీలక ఆపరేషన్ నిర్వహించి ఆకతాయిల ఆగడాలను బయటపెట్టారు. సీపీ సుమతి సాధారణ మహిళలా మారి బస్టాండ్‌లో ఒంటరిగా నిలబడ్డారు. అక్కడ ఉన్నవారికి ఆమె పోలీస్ కమిషనర్ అన్న విషయం తెలియకపోవడంతో పలువురు యువకులు ఆమె చుట్టూ చేరి వేధింపులకు పాల్పడ్డారు. సుమారు నలభై మంది వరకు యువకులు ఆమెను ప్రశ్నలతో ఇబ్బంది పెట్టినట్లు సమాచారం. ఈ ఘటనలో ఎక్కువ మంది విద్యార్థులే ఉండటం గమనార్హంగా మారింది. మహిళలు రాత్రి వేళల్లో ఎదుర్కొనే ఇబ్బందులను స్వయంగా తెలుసుకునేందుకే ఈ ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. కొంతసేపటి తర్వాత అక్కడికి చేరుకున్న పోలీసులు ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల భద్రత విషయంలో రాజీపడబోమని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజా ప్రదేశాల్లో మహిళలను ఇబ్బంది పెట్టే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని వెల్లడించారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని పోలీసులు సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- రైతుల సమస్యలపై వెంటనే స్పందన
- జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి
- బారదాన్, టార్పాలిన్ కొరత లేకుండా చర్యల ఆదేశం



**సిద్దిపేట, మే-06 (మన ప్రజాగళం ప్రతినిధి):** హుస్నాబాద్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా కోహెడ మండలం బస్వాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ధాన్యం తరలింపులో జాప్యం, బారదాన్, టార్పాలిన్ కొరత వంటి సమస్యలను రైతులు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ హైమావతితో ఫోన్‌లో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బారదాన్, టార్పాలిన్ కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని సకాలంలో విక్రయించుకునేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని అధికారులు వెల్లడించారు.

# కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఫైర్

- రాహుల్ గాంధీపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- రైతు సమస్యలపై చర్చకు సిద్ధమని కాంగ్రెస్ నేతలు వెల్లడి
- బీజేపీ--బీఆర్ఎస్ ఒకే తీరుగా వ్యవహరిస్తున్నాయని విమర్శ

**హైదరాబాద్, మే 06 (మన ప్రజాగళం ప్రతినిధి):**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ లాంటి మానవతా హృదయం కలిగిన నాయకుడు దేశంలో దొరకడం కష్టమని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కేటీఆర్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం, మొక్కజొన్న, వరి కొనుగోళ్లపై ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేసిందని, రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలా విడతల వారీగా కాకుండా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేశామని తెలిపారు. వ్యవసాయ రంగంలో శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రైతులకు సబ్సిడీపై ఆధునిక యంత్రాలు అందిస్తున్నామని చెప్పారు. రైతు భరోసా ద్వారా కూడా అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల్లో వరుస పరాజయాలతో బీఆర్ఎస్ నైరాశ్యంలో ఉందని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రైతు సమస్యలపై చర్చకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతుల ఆత్మహత్యలు, గౌరవెల్లి, మల్లన్నసాగర్ ఘటనల సమయంలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరును ప్రజలు మర్చిపోలేదన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోలు వ్యవహారాలపై విచారణ జరుగుతోందని, నిజాలు బయటకు రావాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఒకే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.


## విదేశాల్లో ఎన్ఆర్ఐల అకస్మాత్తు

# హార్ట్ అటాక్ మరణాల పరంపర..



కారణమేంటి?
సాధారణంగా విదేశీ ఉద్యోగం అంటే మెరుగైన జీవనశైలిగా భావిస్తారు. అయితే, ఈ వరుస మరణాలు విదేశాల్లోని ఒత్తిడితో కూడిన జీవన విధానాన్ని మరోసారి చర్చకు తెచ్చాయి.
అమెరికా, కెనడా, యూఏఈ వంటి దేశాలలో స్థిరపడిన యువ భారతీయులు అకస్మాత్తుగా హార్ట్ అటాక్‌తో మరణిస్తున్న వరుస ఘటనలు స్వదేశంలోని వారి కుటుంబాల్లో తీవ్రమైన దిగ్భ్రాంతిని, ఆందోళనను కలిగిస్తున్నాయి. గత మూడు నెలల్లో చోటుచేసుకున్న ఈ విషాదాలు, విదేశాల్లో స్థిరపడిన యువ వృత్తి నిపుణుల భద్రత, ఒత్తిడితో కూడిన జీవనశైలిపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.
యువ వయస్సులోనే హార్ట్ అటాక్‌తో ప్రాణాలు కోల్పోతున్న భారతీయుల పరంపర ఆందోళన కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరుకు చెందిన అభయ్ పత్నాల(32) అమెరికాలోని ఆర్కాన్సాస్‌లో హార్ట్ అటాక్‌తో మరణించారు. అతని ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులను విషాదంలో ముంచెత్తింది, శవాన్ని భారత్‌కు తరలించేందుకు వారు ప్రభుత్వ సహాయాన్ని కోరుతున్నారు. విజయవాడకు చెందిన కార్తిక్(36) నెలరోజుల వ్యవధిలో కన్నుమూశారు. ఇటీవలే తండ్రిని కోల్పోయిన కార్తిక్ మరణం అతని చిన్న కుమార్తెకు, భార్యకు భరించలేని దుఃఖాన్ని మిగిల్చింది. హరిరాజ్ సుదేవన్ (37) యూఏఈలో ఆకస్మికంగా మరణించారు. కేరళకు చెందిన ఇంజనీర్ అయిన హరిరాజ్ అక్టోబరులో హృద్రోగంతో మరణించారు. రమన్‌దీప్ సింగ్ గిల్ (40) కెనడాలో కన్నుమూశారు. కెనడాలో వ్యాపారం నిర్వహిస్తున్న రమన్‌దీప్ సింగ్ గిల్ హార్ట్ అటాక్‌తో ప్రాణాలు కోల్పోయారు. సాయి కృష్ణ అల్లూరి (37) అమెరికాలో అసువులు బాసారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాయి కృష్ణ సెప్టెంబర్‌లో వర్జీనియాలో నడకకు వెళ్లిన సమయంలో హార్ట్ అటాక్‌తో మరణించారు. ప్రతీక్ పాండే (35), అమెరికాలో మరణించారు. ఇండోర్‌కు చెందిన ప్రతీక్ పాండే అమెరికాలోని మైక్రోసాఫ్ట్ కార్యాలయం వద్దే మృతిచెందాడు. ఈ మరణాల్లో చాలావరకు 30 నుండి 45 ఏళ్ల మధ్య వయస్సు గలవారివే కావడం ఆందోళన కలిగిస్తోంది.
ఒత్తిడి , లైఫ్ స్టైల్ : ఆందోళనకు దారితీస్తున్న కారణాలు
సాధారణంగా విదేశీ ఉద్యోగం అంటే మెరుగైన జీవనశైలిగా భావిస్తారు. అయితే, ఈ వరుస మరణాలు విదేశాల్లోని ఒత్తిడితో కూడిన జీవన విధానాన్ని మరోసారి చర్చకు తెచ్చాయి. ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేసే యువకులలో అధిక పని గంటలు, కఠినమైన డెడ్‌లైన్‌లు తీవ్రమైన మానసిక మరియు శారీరక ఒత్తిడికి దారితీస్తున్నాయి. మారిన పనివేళలు, నిద్ర లేకపోవడం, సరైన ఆహారం తీసుకోకపోవడం వంటి అంశాలు గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. కుటుంబానికి దూరంగా ఉండటం వల్ల ఏర్పడే ఒంటరితనం, ఆర్థికపరమైన ఒత్తిళ్లు కూడా హృదయ సంబంధిత సమస్యలకు దోహదపడవచ్చు. వైద్య నిపుణులు కూడా ఈ వయస్సువారిలో గుండె సంబంధిత సమస్యలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ప్రభుత్వ స్పందన, అవగాహన అవసరం
ఈ ఆకస్మిక మరణాలు జరిగినప్పుడు కుటుంబాలు రెండు ప్రధాన సమస్యలను ఎదుర్కొంటున్నాయి. విదేశాల నుంచి భారత్‌కు శవాలను రప్పించడానికి అయ్యే అధిక ఖర్చులను భరించలేక కుటుంబాలు ప్రభుత్వ సహకారం కోసం ఎదురుచూస్తున్నాయి. విదేశాల్లో ఉన్న భారతీయుల ఆరోగ్యం, భద్రతపై ప్రభుత్వాలు, ఎంబసీలు దృష్టి సారించాలి.
నిపుణుల సూచనలు
పని ప్రదేశంలో ఒత్తిడిని తగ్గించుకోవడం, సమతుల్య ఆహారం, వ్యాయామం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి. యువకులు కూడా తరచుగా గుండె పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలి. విదేశాల్లోని భారతీయ యువత తమ పని-జీవిత సమతుల్యత పై దృష్టి సారించి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం అత్యంత అవసరం.

# అతిధివి....అతి చేయకు !



నీవు అతిధివి. ఈ భూమి మీద కొన్నాళ్ళ పాటు జీవించడానికి వచ్చిన అతిధివి. ఈ భూమి నీకు ముందూ ఉంది తరువాత ఉంది, అలాగే ప్రకృతి వనరులు అన్నీ కూడా ఉన్నాయి. వాటిని నీవు ఆస్వాదిస్తూ అనుభవిస్తూ నీకు ఇచ్చిన టైంలో హాయిగా గడిపేయాలి. అంతే తప్ప అతి చేయాలనుకోకు. నీవే శాశ్వతం అనుకుని విర్రవీగకు. నీ కంటే మొనగాళ్ళు, పోటు గాళ్ళు ఎంతో మంది ఈ భూమి మీదకు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారు. కాలం నిశ్శబ్దంగా వారిని సాగనంపింది. భూమి తనలో వారిని ఇముడ్చుకుంది. అలా యుగాలు జగాలు ఎన్నో గడచిపోయాక నీవు కూడా వారి మాదిరిగానే వచ్చారు, వారి లాగానే వచ్చావు. వారికీ నీకూ తేడా ఏమీ లేదు. రేపు నీ టైం అయిపోగానే కాలం ఇంతే నిశ్శబ్దంగా నిన్ను కూడా తనలో కలిపేసుకుంటుంది. కాళ్ళ కింద మట్టి శాశ్వత నిద్రకు కట్టెల పరుపు పరుస్తుంది. అంతటితో ఖేల్ ఖతం అవుతుంది.స్వార్ధంగా ఉండాలా : పుట్టడం గిట్టడం మధ్యలో చేయాల్సింది ఏమీ లేదా వైరాగ్యమేనా అని అనుకోవద్దు. ఈ భూమి మీద నీకో జీవితం వచ్చింది. దానిని నీకు చేతనైనంత వరకు అందంగా మార్చుకో. జీవించడమే గెలుపు అని తెలుసుకో. నీకు ఈ భూమి మీద ఇచ్చిన స్లాట్ లో నీవేంటో నిరూపించుకో. స్వార్ధంగా బతకడం అన్నది కాదు నిర్మాణాత్మకమైన స్వార్ధంగా జీవించడం తెలుసుకో. మరీ ఏవీ లేవు కావు అనుకోకుండా నీకు ఏమి కావాలో నిన్ను నమ్ముకున్న వారికి ఏమి కావాలో చూడు. అది నీ బాధ్యత. వాటి కోసమే తపించు. ఈ విధమైన పోరాటంలో నిజాయతీగా పరిశ్రమించు. నీవీ నీ కుటుంబమే జీవితం అని భావించవద్దు. నీ కుటుంబం బాధ్యతలు తీరాక సమాజం వైపు కూడా కాస్తా చూడు.సమాజంలో ఒకడివి : నీవు ముందు కుటుంబ సభ్యుడివి అయితే కావచ్చు. సమాజానికి కూడా ఒక బాధ్యత గలిగిన సభ్యుడివే అని మరవకు. అలా నీవు ఉన్న ప్రాంతానికి దేశానికి బద్ధుడిగా ఉండు. వీలైనంతగా మేలు చేయడానికి చూడు. కలలో కూడా హాని తలపెట్టడం అన్నది తలవకు. ముఖ్యంగా అందరి బాగు కోరుకో. అందులో నీవుండాలని భావించుకో. అపుడే నీవు పుట్టిన దానికీ నీవు నేర్చిన చదువుకు సాధించిన నైపుణ్యానికి పుణ్యం ధన్యం దక్కుతాయి. ఎలా ఉందో అలా : భూమి అందమైనది, ప్రకృతి ఇంకా గొప్పది. వాటిని కాపాడాల్సిన బాధ్యత నీదే. నీవు పుట్టినప్పుడు అవి ఎలా ఉండేవో తెలుసు కదా. వాటి వల్ల ఎంతో లబ్ది పొందావు కదా. మళ్ళీ వాటిని పాడుచేసి శాశ్వతం కాని నీ జీవితం కోసం మేడలు కోటలు కట్టుకోవడం అవసరమా. ప్రకృతి విధ్వంసం అన్నది అతి పెద్ద తప్పు, నీరు గాలి, భూమి ప్రకృతి ఇలా పంచ భూతాల మీద పగబట్టి మరీ హింస పెట్టి రేపు నీవు పోయాక వచ్చే కొత్త అతిధిల కోసం ఈ నేల మీద ఏమి మిగులుస్తున్నావు. ఈ భూమి ఇప్పటికే మనిషి మనుగడకు కుదరక ఇబ్బంది పడేలా చేస్తున్నారు కదా. మళ్ళీ మనుషులు జీవించేందుకు కొత్త గ్రహాలు ఏవైనా ఉన్నాయా అని పరిశోధన కూడా చేస్తున్నారు. అంటే ఎంతో విలువైన ఈ భూ గ్రహం మనిషి స్వార్ధానికి బలి అయిపోతోంది. ఆ మిగిలిన గ్రహాలు అయినా సవ్యంగా ఉండనీయరాదా అని ప్రకృతి మాత మొత్తుకుంటోంది, అది నీ చెవులకు వినబడదాఈ భూమి మీద మనిషి ఒక్కడే లేడు, ఎనభై నాలుగు లక్షల జీవ రాశులు ఉన్నాయి. చెట్లూ చేమా ఉన్నాయి. నదులూ జల వనరులూ ఉన్నాయి. ఇలా ప్రకృతిలో కలసి ఆ ఆసరాతో జీవిస్తూ ఎన్నో ఉన్నాయి. మరెన్నో ఆధారపడి ఉన్నాయి. మెదడు ఉంది కదా అని తెలివి ఉంది కదా అని నీ తెలివి తేటలతో సర్వ నాశనం చేస్తాను అంటే వాటి గతేంటి, ఇతర జీవరాశులు ఏమి పాపం చేశాయన్నది ఆలోచిస్తున్నావా. ఈ భూమి మీద మనిషికి ఎంత హక్కు ఉందో ఇతర జీవులకూ ఉంది కదా. ఈ సూక్ష్మం ఎలా గ్రహించలేకపోయారు. మరి నిన్ను వివేకవంతుడని ఎలా అనుకోవాలి. చుట్టు పక్కల చూడకుండా ఏ మాత్రం పట్టింపు లేకుండా భూమి లోపలా పైనా ఆకాశం దాకా అంతా దోచేస్తూ పోతే రేపు నీవు ఎలాగూ ఈ భూమి మీద ఉండవు, అది వేయి శాతం గ్యారంటీ. మరి నీతోనే ఈ భూమి ప్రకృతి కూడా పోవాలనా. ఇకనైనా ఆపు నీ స్వార్ధ రాక్ష విన్యాసం. అతిధిని అని సదా మనసులో తలచుకో. ఎపుడైనా ఈ జాగాని ఖాళీ చేసి వెళ్ళిపోవాలని ఎప్పటికీ గుర్తు పెట్టుకో. స్వార్ధం కాస్తా తగ్గించుకో. అందరి కోసం ఆలోచించు. అపుడు దేవుడు గుడి వైపు వెళ్ళాల్సినది లేదు, దేవుడి పటాలకు మొక్కాల్సిన అవసరమూ లేదు, మనిషిగా నీవే మహోన్నతుడిగా ఉంటావు. ఇలా వచ్చిన అతిధులు అందరూ ఆలోచిస్తే ఈ ప్రకృతే నిన్ని దీవిస్తుంది.

# సంపన్నుల సంపద ఎలా పెరుగుతుందో చెప్పిన రిపోర్టు

ఎవరెన్నిచెప్పినా డబ్బులున్నోడికి మరిన్ని డబ్బులు.. కష్టాలున్నోడికి కష్టాలు కలిసి కట్టుగా వచ్చి పడుతుంటాయి. ఫైనాన్స్ విషయంలో మిగిలిన వారి సంగతి ఎలా ఉన్నా.. సంపన్నుల మాటేమిటి? సంపన్నుల తమ పెట్టుబడులు దేని మీద పెడతారు? వారి ఆస్తుల లెక్కలు ఎలా ఉంటాయి? తమ సంపదను మరింత పెంచుకోవటానికి వారేం చేస్తుంటారు? లాంటి ఎన్నో ఆసక్తికర అంశాల్ని ప్రముఖ స్థిరాస్తి కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఒక నివేదికను సిద్ధం చేసింది. అందులో ఆసక్తికర అంశాల్ని పేర్కొంది. సంపాదించే డబ్బుల్లో కొంత భాగాన్ని పొదుపు చేయటం అందరూ చేసే పని అయినప్పటికీ.. ఇందులో మధ్యతరగతి వారితో పోలిస్తే సంపన్నుల తీరు కాస్త భిన్నంగా ఉంటుంది. ఈ వివరాల్ని తాజా రిపోర్టు వెల్లడించింది. దేశంలోని అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిద్యువల్స్ కు సంబంధించి.. వారి పెట్టుబడుల లెక్కలే వేరుగా ఉంటాయని తేల్చారు. ఇంతకూ వీరిని ఏ ప్రాతిపదికన తీసుకున్నారన్న విషయంలోకి వెళితే.. దాదాపు రూ.250 కోట్లు.. అంతకంటే ఎక్కువగా నికర విలువ కలిగిన ఆస్తులన్న వ్యక్తుల్ని పరిశీలించారు. వారు తమ సంపదలో 32 శాతం మొత్తాన్ని స్థిరాస్తి పైనే పెట్టుబడులు పెడుతున్నారు. ~ూశ్రీంశీ =ఝు౦ - అంగు ఆర్భాటాలు వద్దు.. ఫ్యూచరే ముఖ్యం! సగటున ఒక్కో సంపన్నుడు 2.57 ఇళ్లను కలిగి ఉన్నట్లుగా గుర్తించారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. తమకు అదనంగా ఉన్న ఇళ్లను 2023లో 28 శాతం మంది సంపన్నులు అద్దెకు ఇచ్చినట్లుగా గుర్తించారు. 2024లో 12 శాతం సంపన్నులు కొత్త ఇంటిని కొనుగోలు చేశారు. ఇంతే మంది గత ఏడాదిలోనూ కొత్త ఇంటిని తీసుకోవటం గమనార్హం. ప్రపంచంలోని టాప్ 10 విలాసవంతమైన ఇళ్ల మార్కెట్లలో ముంబయి చోటు సంపాదించింది. ఈ జాబితాలో మొదటి స్థానంలో మనీలా ఉండగా.. తర్వాతి స్థానంలో దుబాయ్ ఉంది. తర్వాతి స్థానాల్లో బహమాస్.. అల్గేర్వ్.. కేప్ టైన్ లు ఉన్నాయి. 2022లో ఢిల్లీ 77వ ర్యాంకులో ఉండగా.. తాజాగా 37వ స్థానానికి చేరుకుంది. బెంగళూరు నగరం సైతం 63వ స్థానం నుంచి 59కు చేరుకుంది. అమెరికాలో పోలిస్తే ఆసియా పసిఫిక్ బలంగా ఉందన్న విషయాన్ని పేర్కొన్నారు.రానున్న ఐదేళ్లలో 50 శాతం సంపన్నులు పెరుగుతారని నివేదిక అంచనా వేసింది. గత ఏడాది 13,263 మంది సంపన్నులు ఉంటే.. అంతర్జాతీయంగా 6.26 లక్షల మంది ఉన్నారు. 2022తో పోలిస్తే దేశంలోని సంపన్నుల సంఖ్య 2023 నాటికి పెరిగింది. 2022తో పోలిస్తే 2023లో 6 శాతం భారత్ లో సంపన్నుల సంఖ్య పెరగ్గా.. రానున్న ఐదేళ్లలో అంటే 2028 నాటికి వీరి సంఖ్య 50.1 శాతం పెరుగుతుందన్న అంచనాల్ని నైట్ ఫ్రాంక్ వేసింది. 2024లో తమ సంపద పెరుగుతుందని సంపన్నుల్లో 90 శాతం మంది భావిస్తున్నట్లు ష్ట?కొంది. సంపన్నుల సంఖ్య వృద్ధిలో తుర్కియే 9.7 శాతంతో అగ్రస్థానంలో ఉండగా.. ఆ తర్వాత అమెరికా 7.9 శాతం.. భారత్ 6.1 శాతం.. దక్షిణ కొరియా 5.6 శాతం.. స్విట్జర్లాండ్ 5.2 శాతం ఉన్నట్లుగా పేర్కొంది. అంతర్జాతీయంగా చూస్తే వచ్చే ఐదేళ్లలో 28.1 శాతం పెరుగుదల ఉంటుందని అంచనా వేసింది. ~ూశ్రీంశీ =ఝు౦ - స్పెర్మ్ క్వాలిటీ పై ఆసక్తికర రిపోర్ట్: వేసవి అపోహలకే చెక్! సంపన్నులు తమ పెట్టుబడులు పెట్టే అంశాల్లో 17 శాతం విలాస వస్తువులపై వెచ్చిస్తున్నారని.. వాచీలు..కళాఖండాలు.. ఆభరణాలపై ఖర్చు చేస్తున్నట్లు పేర్కొంది. క్లాసిక్ కార్లు.. లగ్జరీ హ్యాండ్ బాగ్ లు.. వైన్.. అరుదుగా లభించే విస్కీ.. ఫర్నీచర్.. వజ్రాలు.. నాణేలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ట్రెండ్ చూస్తే విలాస వాచీలు మొదటి స్థానంలో ఉంటే.. క్లాసిక్ కార్లు రెండో స్థానంలో ఉన్నట్లుగా పేర్కొన్నారు.

# జెన్ జెడ్ యువతకు ఏమైంది?




## ప్రపంచవ్యాప్తంగా జెనరేషన్ జెడ్ యువత

12 నుంచి 28 ఏళ్ల వయస్సు వారు)లో అసంతృప్తి పెరిగిపోతోంది.ప్రపంచవ్యాప్తంగా జెనరేషన్ జెడ్ యువత 12 నుంచి 28 ఏళ్ల వయస్సు వారు)లో అసంతృప్తి పెరిగిపోతోంది. మధ్య వయసు వారి కంటే ఎక్కువగా నిరాశ, ఆందోళనలను అనుభవిస్తున్నారని ఇటీవల నిర్వహించిన అధ్యయనాలు వెల్లడించాయి. గతంలో "మధ్య వయసు సంక్షోభం" అనే భావన బలంగా ఉండేది. కానీ ఇప్పుడు జెన్‌జెడ్ యువతరం తమ యవ్వనంలోనే తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పరిశోధకులు గుర్తించారు. - మానసిక ఆరోగ్య సంక్షోభం:
"స్కై స్లోప్" మోడల్‌తో ఈ పరిస్థితిని పోల్చుతున్నారు. అంటే గత తరాలు యవ్వనంలో ఉత్సాహంగా ఉండి, మధ్య వయసులో నిరాశకు లోనయ్యేవారు. కానీ జెన్‌జెడ్ యువత మాత్రం యవ్వనంలోనే తీవ్రమైన ఒత్తిడిని అనుభవిస్తున్నారు. వయసు పెరిగే కొద్దీ ఈ పరిస్థితి కాస్త మెరుగుపడే అవకాశం ఉందని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. అమెరికాలోని జణజ గణాంకాలు కూడా ఈ మార్పును స్పష్టం చేస్తున్నాయి. 1993లో యువకులలో కేవలం 2.5% మందికి మాత్రమే మానసిక ఆరోగ్య సమస్యలు ఉండగా.. 2023 నాటికి అది 6.6%కి పెరిగింది. అదే సమయంలో యువతులలో ఈ శాతం 3.2% నుంచి 9.3%కి చేరింది. ~ూశ్రీంశీ =ఝు౦ - అంగు ఆర్భాటాలు వద్దు.. ఫ్యూచరే ముఖ్యం! - జెన్‌జెడ్ ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు 2023లో గ్యాలప్ నిర్వహించిన ఒక సర్వేలో కేవలం 15% మంది జెన్‌జెడ్ యువత మాత్రమే తమ మానసిక ఆరోగ్యం "అత్యుత్తమం"గా ఉందని చెప్పారు. దీనికి ప్రధాన కారణాలుగా నిపుణులు కింది అంశాలను పేర్కొంటున్నారు. జెన్‌జెడ్ యువత సోషల్ మీడియా యుగంలో పుట్టి పెరిగిన తొలి తరం. ఇక్కడ నిరంతరం ఇతరులతో పోల్చుకోవడం, ఆన్‌లైన్ ట్రోలింగ్, సైబర్‌బుల్లింగ్ వంటివి వారి మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. కరోనా లాక్‌డౌన్‌ల వల్ల ఈ తరం తమ కీలకమైన అభివృద్ధి దశలను కోల్పోయారు. పాఠశాలలకు, కళాశాలలకు దూరంగా ఉండటం, సామాజిక పరిచయాలు తగ్గిపోవడంతో ఒంటరితనం, ఆందోళన పెరిగాయి. వ్యక్తిగత అప్పులు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి ఆర్థిక సమస్యలు కూడా వారిలో నిరాశను పెంచుతున్నాయి. స్మార్ట్‌ఫోన్, మానసిక ఆరోగ్యం పరిశోధకుడు అలెక్స్ బ్రైసన్ ప్రకారం.. స్క్రీన్ వాడకం మానసిక ఆరోగ్య సమస్యలకు కేవలం సంబంధం మాత్రమే కాదు.. కొంతవరకు ప్రత్యక్ష కారణం కూడా. మరో పరిశోధకుడు డేవిడ్ జి. బ్లాంచ్‌ఫ్లవర్ ఈ పరిస్థితిని "ప్రపంచవ్యాప్త సంక్షోభం"గా అభివర్ణించారు. పాఠశాలల్లో ఫోన్‌లను నిషేధించడం, వ్యక్తిగత సామాజిక సంబంధాలను పెంచుకోవడం వంటి చర్యలు తీసుకోవడం అవసరమని ఆయన సూచించారు. - ఎవరు జెన్‌జెడ్? జెనరేషన్ జెడ్ అంటే 1997 నుంచి 2012 మధ్య జన్మించిన యువత. వీరు సాంకేతికంగా చాలా తెలివైనవారైనా, అధిక స్క్రీన్ టైమ్ కారణంగా వారి సామాజిక జీవనం, అలవాట్లు, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయి. మొత్తంగా జెన్‌జెడ్ యువత ఆనందాన్ని కనుగొనడంలో గత తరాల కంటే ఎక్కువ కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించి, వారి మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం సమాజంలో అందరి బాధ్యత.

# టాటూలలకు సంబంధించి ఆసక్తికర విషయం!

ఇందులో భాగంగా టాటూలు వేయించుకున్న నలుగురిలో ఒక్కరు ఆ విషయంపై విచారం వ్యక్తం చేస్తున్నారని పీటీఐ వార్తాసంస్థ వెల్లడించింది. చాలా మంది టాటూలు వేయించుకుకోవడాన్ని ఇష్టపడుతుంటారు. మరికొంతమదైతే రెగ్యులర్ గా కొత్త కొత్త టాటాలను వేయించుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో కొంతమంది పేరెంట్స్ పేర్లు రాయించుకుంటే.. మరికొంతమంది ప్రియుడు, ప్రియురాలి పేర్లు రాయించుకుంటూ ఉంటారు. ఇంకొంత మంది పిల్లల పేర్లు, దేవుళ్ల బొమ్మలతో టాటూలు వేయించుకుంటుంటారు. ఈ క్రమంలో టాటూల గురించి ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. అవును... టాటూలంటే కొంతమంది పిచ్చి ఇష్టం ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా కొంతమంది పైకి బహిరంగంగా కనిపించే చోట టాటూలు వేయించుకుంటే.. కొంతమంది బయటకు కనిపించకుండా



వేయించుకుంటారు. ఈ క్రమంలో చాలా మంది రెగ్యులర్ గా వాటిని మారుస్తుంటారు. మరికొంతమంది వేయించుకున్న టాటూలను కొంతకాలానికి తీసేయాలని అనుకుంటూ ఉంటారు. దీనికోసం టాటూలను రిమూవ్ చేసే క్లీనిక్కులకు వెళుంటారు. ఈ సమయంలో వారి సంఖ్య పెరుగుతుందని తెలుస్తుంది.
వాస్తవానికి కొంతమంది చాలా ఇంట్రస్ట్ తో టాటూలు వేయించుకుంటే.. మరికొంతమంది మాత్రం ఎమోషన్ లో వేయించేసుకుంటారు. దీంతో కొంతకాలానికి వాటిని తొలగించాలని భావిస్తుంటారు. ఎమోషన్ లో నిర్ణయం తీసుకుని వేయించుకున్నంత సులువుగా వాటిని రిమూవ్ చేసుకోలేకపోతున్నామని విచారం వ్యక్తం చేస్తుంటారు. ఈ సమయంలో ఇలా టాటూలు వేయించుకున్న వారిలో కనీసం నలుగురిలో ఒక్కరు ఆ విషయంపై విచారం వ్యక్తం చేస్తున్నారంట. ఇందులో భాగంగా టాటూలు వేయించుకున్న నలుగురిలో ఒక్కరు ఆ విషయంపై విచారం వ్యక్తం చేస్తున్నారని పీటీఐ వార్తాసంస్థ వెల్లడించింది. ఈ క్రమంలోనే వాటిని తొలగించుకునేందుకు.. బెస్ట్ టాటూ క్లీనిక్స్ అంటూ గూగుల్ లో సెర్చ్ చేస్తున్నారని తెలిపింది. కాగా... టాటూలను తొలగించుకునే విషయంలో అనుభవజ్ఞులైన వారినే సంప్రదించాలని చెబుతారు. టాటూలను తొలగించే ప్రక్రియ లేజర్ ద్వారా ఉండటం వల్ల.. చర్మ పొర సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ పని చేస్తారు. పైగా ఈ ప్రక్రియ ఒక సెషన్ లో పూర్తయ్యేది కాదని అంటారు. ఇంక్, ఆర్ట్ స్టైల్, టాటూ సైజ్ మొదలైన విషయాలపై ఈ సెషన్స్ ఆధారపడి ఉంటాయి.

# నాగర్ కర్నూల్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం

- శ్రీపురం చౌరస్తాలో ప్రారంభించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్
- ట్రాఫిక్ సమస్యల నివారణకు ఆధునిక చర్యలు
- ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచన



**నాగర్ కర్నూల్, మే 06 మన ప్రజాగళం న్యూస్ :** నాగర్ కర్నూల్ పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రారంభించారు. పట్టణంలోని శ్రీపురం చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పట్టణాల్లో ట్రాఫిక్ నియంత్రణ అత్యంత అవసరమైందన్నారు. ప్రజలకు ప్రయాణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఆలోచనతో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీపురం చౌరస్తాతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతంలో కూడా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సిగ్నల్స్ వల్ల వాహనాల రాకపోకలు క్రమబద్ధీకరించబడటంతో పాటు ప్రమాదాల నివారణకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ వంటి భద్రతా నియమాలను తప్పకుండా అనుసరించాలని, సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్, ఎస్సై గోవర్ధన్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ కళ్యాణ్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సునేంద్రతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణకు తీసుకున్న ఈ చర్యలను స్థానిక ప్రజలు స్వాగతిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి సదుపాయాలు కల్పించాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రుగొండ పీహెచ్‌సీపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై సమగ్ర పరిశీలన
- రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ అంకిత్
- ఖాళీ పోస్టుల భర్తీపై అధికారులకు ఆదేశాలు

**భద్రాద్రి కొత్తగూడెం, మే-06 మన ప్రజాగళం న్యూస్ :** చంద్రుగొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది పనితీరును ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ విభాగాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రోగులతో నేరుగా మాట్లాడి వారికి



అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. వైద్యుల అందుబాటు, మందుల సరఫరా, చికిత్స విధానం వంటి అంశాలపై ఆరా తీశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి రిజిస్టర్లు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్లు, నర్సులు, ఖాళీ పోస్టులపై సమాచారం సేకరించారు. మందుల నిల్వ గదిని తనిఖీ చేసి అవసరమైన అన్ని ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్తపరీక్షలు, ఇతర నిర్ధారణ సేవల నిర్వహణపై కూడా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ల్యాబ్ పరికరాలు, పరీక్షల సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని అధికారులకు సూచనలు చేశారు. ప్రసూతి విభాగాన్ని సందర్శించి గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. హోమియో వైద్యశాలలో వైద్యుడు లేకపోవడాన్ని గుర్తించిన జిల్లా కలెక్టర్ ఆ పోస్టును త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. ప్రజలకు అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ తనిఖీలో మెడికల్ అధికారి రాము, తాసిల్దార్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- ధాన్యం కొనుగోలుపై అత్యవసర సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అదనపు ట్రక్కులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు
- నర్మెట్ట, తరిగొప్పుల రైతుల కోసం మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు



**జనగామ, మే-06 మన ప్రజాగళం న్యూస్ :** అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార, రవాణా, మార్కెటింగ్, డిఆర్డిఓ, మార్క్ ఫెడ్ తదితర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం కురిసిన అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి వెంటనే మిల్లింగ్‌కు పంపించాలని సూచించారు. ఇప్పటికే ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ట్రక్కు కేటాయించినట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాలకు అదనపు ట్రక్కులు పంపించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లులకు



తరలించాలని ఆదేశించారు. ధాన్యం దిగుమతిలో మిల్లర్లు రైతులకు ఇబ్బందులు కలిగించకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మిల్లును అధికారులు పరిశీలిస్తూ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి కొనుగోలు కేంద్రంలో అదనపు టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఏఈఓలు ప్రతి రోజు కేంద్రాలను సందర్శిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. నర్మెట్ట, తరిగొప్పుల మండలాల రైతులకు ఉపయోగపడే విధంగా అనువైన ప్రదేశంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేసి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన మక్కలను నిర్దేశించిన గోదాంలలో భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిఓ, ఇంచార్జ్ డిఆర్డిఓ, పౌరసరఫరాల డిఎం, మార్కెటింగ్ అధికారులు, ఇంచార్జ్ మార్క్ ఫెడ్ అధికారి, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి సమన్వయంతో కృషి

- మేయర్ సేవలు ప్రశంసనీయమన్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ
- నగర అభివృద్ధికి కలిసి పనిచేస్తామని స్పష్టీకరణ



**వరంగల్, మే-06 మన ప్రజాగళం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. సమావేశం ముగిసిన అనంతరం నగర మేయర్ గుండు సుధారాణిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధిలో మేయర్ గుండు సుధారాణి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. నగరంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల విస్తరణ, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు వంటి అంశాల్లో చేపడుతున్న చర్యలు ప్రజలకు మేలు చేస్తున్నాయని తెలిపారు. తాను ఎంపీగా వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో కృషి చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ సిటీ, అమృత్ పథకాల అమలులో సహకారం అందిస్తున్నామని, డ్రైనేజ్, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో కలిసి పనిచేస్తామని ఎంపీ స్పష్టం చేశారు. నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని వర్గాల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు. నగరాభివృద్ధి పనుల్లో పరస్పర సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# సీఎం సహాయ నిధితో మల్లేశం చికిత్సకు ఆర్థిక భరోసా

- కాలేయం, మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న బాధితుడికి ఎల్ఓసి మంజూరు
- మాజీ మంత్రి బసవరాజు సారయ్య చొరవతో స్పందించిన సీఎం కార్యాలయం
- కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రం అందజేత



**వరంగల్, మే-06 మన ప్రజాగళం న్యూస్ :** ఖిలా వరంగల్ మధ్యకోట యాదవ వీధికి చెందిన దేనబోయిన మల్లేశం కాలేయం, మూత్రపిండాల సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన చికిత్సకు సుమారు ఐదు లక్షల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు వెల్లడించడంతో కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కోసం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యను సంప్రదించారు. మల్లేశం కుటుంబ ఆర్థిక పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య చికిత్స ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి జారీ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి కార్యాలయం సీఎం సహాయ నిధి కింద చికిత్సకు అవసరమైన మొత్తానికి ఎల్ఓసి మంజూరు చేసింది. ఈ సందర్భంగా దేనబోయిన మల్లేశం కుమారుడు ప్రసాద్‌కు ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులు సీఎం కార్యాలయం, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా అనేక మంది నిరుపేదలకు వైద్య సహాయం అందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, ఐఎన్టీయూసీ నాయకులు బైరబోయిన చంద్రమౌళి, కూచన ఏకాంబరం, కాంద్రాతి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి



**జనగామ, మే 06 మన ప్రజాగళం న్యూస్ :** ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా టోకెన్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బుధవారం జిల్లాలోని నర్మెట్ట మండలంలోని బొమ్మకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ, రికార్డుల నిర్వహణ, ధాన్యం నిల్వ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టోకెన్ విధానం సక్రమంగా అమలు చేస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. కాంటా ప్రక్రియను వేగంగా పూర్తి చేసి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. లారీలు సమయానికి అందుబాటులో లేకపోతే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించే వాహన యాజమాన్యంపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్ర నిర్వాహకులు కొనుగోలుకు సంబంధించిన అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవడంతో పాటు ఓపీఎంఎస్‌లో కూడా కొనుగోలు వివరాలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. అనంతరం రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ కొనుగోలు ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు కప్పి భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# హెల్త్

## వేసవిలో పచ్చళ్ల శక్తి...
# రుచితో పాటు ఆరోగ్యం

- రుచిని పెంచే సంప్రదాయ ఆహారం
- జీర్ణక్రియకు తోడ్పడే పచ్చళ్ళు
- మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మేలు

తెలుగు వంటింట్లో పచ్చళ్ళకు ప్రత్యేక స్థానం ఉంది. అన్నంలో కొద్దిగా పచ్చడి ఉంటే చాలు భోజనం మరింత రుచిగా మారుతుంది. పాత కాలం నుండి పచ్చళ్ళను నిల్వ ఉంచే పద్ధతి కొనసాగుతోంది. ముఖ్యంగా మామిడి, నిమ్మ, గోంగూర వంటి పచ్చళ్ళు ప్రతి ఇంట్లో కనిపించే సంప్రదాయ ఆహారంగా నిలిచాయి. పచ్చళ్ళలో ఉపయోగించే మసాలాలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మిరపకాయ, ఆవాలు, మెంతులు వంటి పదార్థాలు కడుపు పని సక్రమంగా జరిగేలా చేస్తాయి. ఆకలి పెరగడంలో కూడా ఇవి సహాయపడతాయి. భోజనం రుచిగా అనిపించడంలో పచ్చళ్ళ పాత్ర కీలకం. పచ్చళ్ళలో నూనె, ఉప్పు ఎక్కువగా వాడటం వల్ల ఇవి ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి. ఈ నూనె శరీరానికి కొంత శక్తిని అందిస్తుంది. అలాగే కొన్ని పచ్చళ్ళలో ఉండే పులుపు పదార్థాలు శరీరానికి చల్లదనాన్ని కూడా ఇస్తాయి. వేసవిలో తగిన మోతాదులో తీసుకుంటే తినడానికి ఆసక్తిని పెంచుతాయి. అయితే పచ్చళ్ళను అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఎక్కువ ఉప్పు, మసాలాలు ఉన్నందున రక్తపోటు సమస్యలు, కడుపు మంట వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పరిమితంగా మాత్రమే తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇంట్లో తయారు చేసే పచ్చళ్ళు ఆరోగ్యకరంగా ఉంటాయి. శుభ్రత పాటిస్తూ, మంచి నాణ్యత గల పదార్థాలతో తయారు చేస్తే మరింత మేలు ఉంటుంది. మార్కెట్‌లో లభించే పచ్చళ్ళలో ప్రిజర్వేటివ్స్ ఉండే అవకాశం ఉండటంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలి. మొత్తానికి, పచ్చళ్ళు మన సంప్రదాయ ఆహారంలో ముఖ్యమైన భాగం. రుచిని పెంచడమే కాకుండా జీర్ణక్రియకు కూడా తోడ్పడతాయి. అయితే మితంగా తీసుకుంటేనే ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. సరైన పరిమాణంలో పచ్చళ్ళను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.




## కళ్ల ఆరోగ్యం కాపాడుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలు

- డిజిటల్ యుగంలో కళ్లపై పెరుగుతున్న ఒత్తిడి
- సరైన అలవాట్లు కళ్లను రక్షిస్తాయి
- చిన్న జాగ్రత్తలు పెద్ద సమస్యలను నివారిస్తాయి



ప్రస్తుతం డిజిటల్ పరికరాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కళ్ల ఆరోగ్యం పై ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. మొబైల్, కంప్యూటర్, టీవీ వంటి పరికరాలను గంటల కొద్దీ ఉపయోగించడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరుగుతోంది. దీని వల్ల కంటి నొప్పి, ఎండిపోయిన భావన, దురద, తలనొప్పి వంటి సమస్యలు సాధారణంగా మారుతున్నాయి.కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే కొన్ని సరళమైన అలవాట్లు పాటించడం అవసరం. ప్రతి 20 నిమిషాలకు ఒకసారి స్క్రీన్ నుంచి దూరంగా చూసే అలవాటు పెట్టుకోవాలి. దీనివల్ల కళ్లకు విశ్రాంతి లభిస్తుంది. అలాగే కళ్లను తరచుగా మూసి తెరవడం ద్వారా ఎండిపోయే సమస్య తగ్గుతుంది.ఆహారం కూడా కళ్ల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. విటమిన్ ఏ, సి, ఈ ఉన్న ఆహారాలు తీసుకోవడం వల్ల కళ్లకు మేలు జరుగుతుంది. క్యారెట్, పాలకూర, గుడ్లు వంటి ఆహారాలు కళ్లకు శక్తిని ఇస్తాయి. తగినంత నీరు తాగడం కూడా కళ్లను తడిగా ఉంచడంలో సహాయపడుతుంది.కళ్ల పరిశుభ్రత కూడా చాలా ముఖ్యం. చేతులు శుభ్రం చేయకుండా కళ్లను తాకకూడదు. బయట నుంచి వచ్చాక ముఖాన్ని కడగడం ద్వారా కళ్లలోకి దుమ్ము చేరకుండా నివారించవచ్చు. అవసరమైతే వైద్యుల సలహాతో కంటి చుక్కలు వాడాలి.నిద్ర కూడా కళ్ల ఆరోగ్యానికి కీలకం. రోజుకు కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలి. నిద్ర తక్కువగా ఉంటే కళ్ల కింద నల్లటి వలయాలు, అలసట కనిపిస్తాయి. సరైన విశ్రాంతి కళ్లకు అవసరం.మొత్తానికి, కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే జీవనశైలిలో చిన్న మార్పులు చేయడం అవసరం. డిజిటల్ పరికరాల వినియోగాన్ని నియంత్రించడం, సరైన ఆహారం తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం ద్వారా కళ్ల సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు.

## వేసవిలో మహిళలు తలస్నానం...

- ఎంత తరచుగా చేయాలి?
- వేడి కాలంలో తల సంరక్షణ ఎందుకు కీలకం
- చెమట, దుమ్ము ప్రభావం తగ్గించేందుకు మార్గాలు
- సరైన తలస్నానం అలవాట్లు ఎలా ఉండాలి



వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో మహిళల తల చర్మం పై ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. అధిక వేడి కారణంగా చెమట ఎక్కువగా రావడం వల్ల తలలో జిడ్డు పెరుగుతుంది. దీనితో దురద, చుండ్రు, జుట్టు రాలడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ముఖ్యంగా పొడవైన జుట్టు కలిగిన మహిళలు ఈ సమస్యలను ఎక్కువగా ఎదుర్కొంటారు. అందువల్ల తలస్నానం ఎంత తరచుగా చేయాలి అనే అంశం ఆరోగ్య పరంగా కీలకంగా మారింది. వైద్య నిపుణుల సూచనల ప్రకారం వేసవిలో వారానికి కనీసం రెండు నుంచి మూడు సార్లు తలస్నానం చేయడం ఉత్తమం. బయట ఎక్కువగా తిరిగే వారు, ఎక్కువగా చెమటపడే వారు వారానికి మూడు నుంచి నాలుగు సార్లు తలస్నానం చేయవచ్చు. ఇది తల చర్మాన్ని శుభ్రంగా ఉంచి బ్యాక్టీరియా పెరుగుదలను తగ్గిస్తుంది. తలలో వేడి తగ్గి చల్లదనం కలుగుతుంది. తలస్నానం చేయడం వల్ల తలపై పేరుకుపోయిన చెమట, దుమ్ము, కాలుష్యం తొలగిపోతాయి. దీంతో తల చర్మం శ్వాస తీసుకునేలా మారుతుంది. జుట్టు తాజాగా కనిపిస్తుంది. అలాగే దుర్వాసన సమస్యలు తగ్గుతాయి. వేసవిలో ఎక్కువగా కనిపించే చెమటకాయలు, తల దురద వంటి సమస్యలను నివారించడంలో ఇది సహాయపడుతుంది. అయితే ప్రతిరోజూ షాంపూ వాడటం వల్ల జుట్టు సహజ తేమ కోల్పోయే ప్రమాదం ఉంది. దీంతో జుట్టు పొడిబారడం, బలహీనపడడం జరుగుతుంది. కాబట్టి వారానికి రెండు లేదా మూడు సార్లు మాత్రమే షాంపూ వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. మిగతా రోజుల్లో కేవలం నీటితో తలను శుభ్రం చేసుకోవచ్చు. తలస్నానం తర్వాత జుట్టును సరిగా ఆరబెట్టడం చాలా ముఖ్యం. తడి జుట్టుతో ఉండడం వల్ల ఫంగల్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే వారానికి ఒకసారి సహజ నూనెలతో తలకు మసాజ్ చేయడం ద్వారా రక్తప్రసరణ మెరుగుపడి జుట్టు బలంగా ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. మొత్తానికి, వేసవిలో మహిళలు తలస్నానం విషయంలో సరైన సమతుల్యత పాటించడం అవసరం. ఎక్కువగా చేయడం కూడా మంచిది కాదు, తక్కువగా చేయడం కూడా సమస్యలకు దారితీస్తుంది. వ్యక్తిగత అవసరాలు, జీవనశైలి ఆధారంగా వారానికి రెండు నుంచి మూడు సార్లు తలస్నానం చేయడం ఉత్తమం. సరైన జాగ్రత్తలు పాటిస్తే జుట్టు ఆరోగ్యంగా, అందంగా ఉంటుంది.

## కందిపప్పు ఎక్కువైతే సమస్యలేనా?



కందిపప్పు పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. అయితే ఇది ఎంత మంచిదైనా మోతాదు మించితే కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవారు కందిపప్పు అధికంగా తీసుకుంటే అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. కందిపప్పులో ప్రోటీన్లు అధికంగా ఉండటంతో శరీరానికి శక్తి అందుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే అదే సమయంలో ఇది జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుందని వివరించారు. ఒకేసారి ఎక్కువగా తీసుకుంటే కడుపులో గ్యాస్ ఏర్పడటం, బరువుగా అనిపించడం వంటి సమస్యలు రావచ్చని అంటున్నారు. కొంతమందిలో కందిపప్పు వల్ల అలర్జీ లక్షణాలు కూడా కనిపించవచ్చని వైద్యులు తెలిపారు. చర్మంపై దద్దుర్లు, కడుపు నొప్పి, వాంతులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరి శరీర స్వభావం వేరుగా ఉండటంతో ఆహారపు అలవాట్లలో జాగ్రత్త అవసరమని చెబుతున్నారు. కందిపప్పును బాగా ఉడికించి తీసుకోవడం వల్ల జీర్ణం సులభమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కూరగాయలతో కలిపి తీసుకుంటే మరింత మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు. రోజువారీ ఆహారంలో పరిమిత మోతాదులో మాత్రమే చేర్చడం మంచిదని వైద్యులు అంటున్నారు. ఇటీవల వేగంగా తయారయ్యే ఆహారాల ప్రభావంతో సంప్రదాయ ఆహారాల వినియోగం తగ్గుతున్నప్పటికీ కందిపప్పు వంటి సహజ ఆహారాలకు మంచి ప్రాధాన్యం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఆరోగ్య ప్రయోజనాల కోసం అయినా మితిమీరిన వినియోగం సరైంది కాదని హెచ్చరిస్తున్నారు. సమతుల ఆహారం ఆరోగ్యానికి ఎంతో అవసరమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. కందిపప్పు కూడా సరైన మోతాదులో తీసుకుంటేనే పూర్తి ప్రయోజనం ఉంటుందని పేర్కొంటున్నారు. ఆహారపు అలవాట్లలో నియంత్రణ పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# బిజినెస్

## రూ. 599తో 70 రోజులు..
## బీఎస్ఎన్ఎల్ సూపర్ ప్లాన్




**హైదరాబాద్, మే 6 మన ప్రజాగళం న్యూస్ :** ప్రైవేట్ టెలికాం సంస్థలు టారిఫ్ ధరలను వరుసగా పెంచుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారులకు ఊరటనిచ్చేలా సరికొత్త రీఛార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలను అందించాలనే లక్ష్యంతో రూ. 599 ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం పెరుగుతున్న ఖర్చుల మధ్య ఈ ప్లాన్ సామాన్య వినియోగదారులకు ఉపశమనంగా మారింది.ఈ ప్లాన్‌లో ప్రధాన ఆకర్షణ దీని సుదీర్ఘ కాలపరిమితి. ఒక్కసారి రూ. 599తో రీఛార్జ్ చేసుకుంటే వినియోగదారులు 70 రోజుల పాటు ఎలాంటి ఆందోళన లేకుండా సేవలను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ 3 జీబీ హైస్పీడ్ డేటాను అందిస్తున్నారు. మొత్తం కాలపరిమితిలో 210 జీబీ డేటా లభించనుండగా, రోజువారీ పరిమితి పూర్తయిన తర్వాత కూడా తక్కువ వేగంతో ఇంటర్నెట్ సేవలు కొనసాగుతాయి.కేవలం కాలింగ్, డేటా సేవలకే పరిమితం కాకుండా వినోదాన్ని కూడా ఈ ప్లాన్‌లో భాగం చేశారు. 'బి టీవీ' సేవ ద్వారా లైవ్ టీవీ ఛానెల్స్‌తో పాటు తాజా సినిమాలను వీక్షించే అవకాశం కల్పిస్తున్నారు. దీంతో వినియోగదారులు అదనపు ఖర్చు లేకుండానే వినోదాన్ని ఆస్వాదించవచ్చు.అదే సమయంలో ఓటీటీ ప్రియులను దృష్టిలో ఉంచుకుని రూ. 499 ప్లాన్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌తో జియో హాట్‌స్టార్, సోనీ లివ్, జీ5 వంటి ప్రముఖ వేదికలను మూడు నెలల పాటు వీక్షించే అవకాశం కల్పిస్తోంది. ప్రైవేట్ టెలికాం సంస్థలు ఇలాంటి సేవలకు అధిక ధరలు వసూలు చేస్తున్న తరుణంలో, తక్కువ ధరలో ఈ సౌకర్యాలను అందించడం గమనార్హం.మొత్తానికి, పెరుగుతున్న టారిఫ్‌ల మధ్య తక్కువ ధరలో ఎక్కువ ప్రయోజనాలను అందిస్తూ బీఎస్ఎన్ఎల్ మరోసారి వినియోగదారుల దృష్టిని ఆకర్షిస్తోంది.

## యుద్ధ ప్రభావం.. భారత్ వృద్ధి అంచనాలకు కోత




**న్యూఢిల్లీ/సమర్‌కండ్, మే 6 మన ప్రజాగళం న్యూస్ :** అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం పశ్చిమాసి యాలో తీవ్ర సంక్షోభానికి దారి తీస్తుండగా, దాని ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై కూడా పడుతోంది. ముఖ్యంగా ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా అంతరాయాలు తలెత్తడం వంటి కారణాలతో దేశ జీడీపీ వృద్ధి అంచనాలు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆసియా అభివృద్ధి బ్యాంక్ తాజా అంచనాల్లో కోతలు పెట్టింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో భారత జీడీపీ వృద్ధి 6.3 శాతానికే పరిమితం కావచ్చని ఏడీబీ ప్రధాన ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ తెలిపారు. గత నెలలో 6.9 శాతంగా అంచనా వేసిన వృద్ధిరేటును ఇప్పుడు 0.6 శాతం తగ్గించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం (2027-28) అంచనాలపై కూడా ప్రతికూల ప్రభావం ఉండొచ్చని సూచనలు కనిపిస్తున్నాయి.యుద్ధం ప్రారంభానికి ముందు బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు 70 డాలర్ల వద్ద ఉండగా, ప్రస్తుతం అది 110 డాలర్ల దాకా చేరింది. మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు కొనసాగితే ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ తన ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతులపై ఆధారపడటం వల్ల ఈ పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది.ముడి చమురు ధరలు పెరగడం వల్ల కేవలం ఇంధన రంగమే కాకుండా ఇతర రంగాలపై కూడా ప్రభావం పడుతోంది. సబ్బులు, ఎరువులు, పెయింట్లు వంటి ఉత్పత్తుల ధరలు ఇప్పటికే పెరుగుతున్నాయి. దీంతో వినియోగదారులపై భారం పెరుగుతోంది. అంతేకాకుండా, దిగుమతి బిల్లు పెరగడం, కరెంట్ ఖాతా లోటు, రూపాయి విలువ పడిపోవడం, ద్రవ్యోల్బణం పెరగడం వంటి సమస్యలు ఆర్థిక వ్యవస్థను ఒత్తిడికి గురి చేస్తున్నాయి.పశ్చిమాసియా సంక్షోభం దీర్ఘకాలం కొనసాగితే భారత్‌కు తీవ్ర ఆర్థిక ప్రమాదం ఉంటుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ అధ్యక్షుడు రాజీవ్ మేమాని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5 శాతం దిగువకే పరిమితం కావచ్చని అభిప్రాయపడ్డారు.ద్రవ్యోల్బణం పెరగడం, వడ్డీ రేట్ల పెంపు, తయారీ రంగ మందగమనం వంటి అంశాలు కలిసి వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎరువుల ధరలు పెరగడం వల్ల వ్యవసాయ రంగం దెబ్బతిని, ఆహార ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.మొత్తానికి, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కేవలం ప్రాంతీయ సమస్యగా కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపిస్తూ భారత వృద్ధి అవకాశాలపై కూడా నీడ వేసినట్లైంది.

## తెలుగు రాష్ట్రాల్లో రూ.1,254 కోట్లు క్లెయిమ్స్: స్టార్ హెల్త్

**హైదరాబాద్, మే 6 మన ప్రజాగళం న్యూస్ :** గడిచిన ఆర్థిక సంవత్సరంలో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం రూ.1,254 కోట్ల విలువైన 1.8 లక్షల పాలసీలను క్లెయిం చేసినట్లు స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఆనంద్ రాయ్ వెల్లడించారు. అంతక్రితం ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం 24 శాతం పెరిగిందని తెలిపారు. కంపెనీ మొత్తం వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా ప్రస్తుతం 10 శాతంగా ఉందని, రాబోయే మూడు నుంచి నాలుగేళ్లలో అది 12 నుంచి 15 శాతానికి పెరిగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్య బీమాపై ప్రజల్లో అవగాహన పెరగడం, వైద్య ఖర్చులు అధికమవుతున్న నేపథ్యంలో ఇన్సూరెన్స్‌కు డిమాండ్ పెరుగుతోందని పేర్కొన్నారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి దేశవ్యాప్తంగా రూ.24 వేల కోట్ల ప్రీమియం వసూళ్ల లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కొత్త ఉత్పత్తులు, సేవలను విస్తరించడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సంస్థ 35కు పైగా ఆరోగ్య బీమా పాలసీలను మార్కెట్లో అందుబాటులో ఉంచి వినియోగదారులకు విభిన్న ఎంపికలను కల్పిస్తోంది.మొత్తానికి, తెలుగు రాష్ట్రాల్లో ఆరోగ్య బీమా రంగం వేగంగా విస్తరిస్తుండగా, స్టార్ హెల్త్ తన వ్యాపారాన్ని మరింతగా పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది.

## బంగారం, వెండి ధరలు తగ్గుముఖం



**హైదరాబాద్, 6 మన ప్రజాగళం న్యూస్ :** ఇటీవల రూ.1.5 లక్షల మార్క్ దిగువకు చేరిన బంగారం ధరలు మరింత తగ్గుముఖం పట్టాయి. బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది కొంత ఊరట కలిగించే పరిణామంగా మారింది. అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితి ప్రభావంతో పసిడి ధరలు క్రమంగా దిగజారుతున్నాయి.తాజా వివరాల ప్రకారం, బుధవారం ఉదయం పరిస్థితిని పరిశీలిస్తే హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,170గా నమోదైంది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,36,740గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,220గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,36,890గా కొనసాగుతోంది. ఇక వెండి ధరల విషయానికొస్తే, స్వల్పంగా తగ్గుదల కనిపించింది. కిలోకు సుమారు వంద రూపాయల మేర పడిపోయింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,64,900గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.2,54,900గా నమోదైంది. అలాగే చెన్నైలో వెండి ధర రూ.2,64,900గా ఉండగా, బెంగళూరులో రూ.2,54,900గా కొనసాగుతోంది.మొత్తానికి, బంగారం, వెండి ధరలు తగ్గుతుండటంతో కొనుగోలుదారులు కొంత ఊరట పొందుతున్నారు. అయితే అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఈ ధరల్లో మార్పులు కొనసాగవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## హానర్ ప్లే 80 ప్లస్ లాంచ్..
### - భారీ బ్యాటరీతో ఆకట్టింపు



**బీజింగ్, మే 6 మన ప్రజాగళం న్యూస్ :** బడ్జెట్, మధ్యశ్రేణి విభాగాల్లో తన స్థాయిని మరింత బలపరచుకునేందుకు హానర్ సంస్థ చైనాలో 'హానర్ ప్లే 80 ప్లస్' స్మార్ట్‌ఫోన్‌ను అధికారికంగా విడుదల చేసింది. మూడు ఆకర్షణీయమైన రంగుల్లో, నాలుగు వేర్వేరు నిల్వ ఎంపికలతో ఈ ఫోన్ అందుబాటులోకి వచ్చింది.ఈ ఫోన్‌లో వినియోగదారులను ఆకట్టుకునే పలు కీలక ఫీచర్లను సంస్థ అందించింది. ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో కూడిన స్నాప్‌డ్రాగన్ 4 చిప్‌సెట్‌తో ఈ పరికరం పనిచేస్తుంది. రోజువారీ పనులను వేగంగా నిర్వహించేందుకు ఇది అనుకూలంగా ఉంటుందని కంపెనీ చెబుతోంది. సాఫ్ట్‌వేర్ పరంగా మ్యాజిక్ ఓఎస్ 10 యూజర్ ఇంటర్‌ఫేస్‌పై ఈ ఫోన్ నడుస్తుంది. ఇది వినియోగదారులకు స్మూత్ అనుభవంతో పాటు మెరుగైన భద్రతను అందిస్తుంది.ఈ ఫోన్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది దీని భారీ బ్యాటరీ. 7,500 మిల్లీ ఆంపియర్ గంటల సామర్థ్యం కలిగిన బ్యాటరీను ఇందులో అమర్చారు. ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే సాధారణ వాడకంలో రెండు రోజుల పాటు పనిచేస్తుందని సంస్థ పేర్కొంది. అదనంగా, ప్రకాశవంతమైన డిస్ప్లే, మెరుగైన కెమెరా వ్యవస్థను కూడా ఇందులో అందించారు.ధరల విషయానికి వస్తే, చైనాలో బేస్ మోడల్ (6 జీబీ ర్యామ్ ం 128 జీబీ నిల్వ) ధర సుమారు రూ.24 వేలుగా నిర్ణయించారు. స్టోరేజ్ పెరిగే కొద్దీ ఇతర వేరియంట్ల ధరలు కూడా మారుతాయి. ప్రస్తుతం చైనా మార్కెట్లో అందుబాటులో ఉన్న ఈ స్మార్ట్‌ఫోన్, త్వరలోనే భారత మార్కెట్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.మొత్తానికి, భారీ బ్యాటరీ, సరసమైన ధర, ఉపయోగకరమైన ఫీచర్లతో 'హానర్ ప్లే 80 ప్లస్' మధ్యశ్రేణి వినియోగదారులను ఆకట్టుకునేలా కనిపిస్తోంది.

# 'ఎల్లమ్మ'లో హీరోయిన్ క్లారిటీ



'బలగం' సినిమాతో భావోద్వేగాలను హృదయానికి హత్తుకునేలా తెరకెక్కించి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న దర్శకుడు వేణు యెల్దండి, తన రెండో ప్రాజెక్ట్‌గా రూపొందిస్తున్న 'ఎల్లమ్మ' చిత్రంతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే టాలీవుడ్‌లో ఆసక్తికర చర్చలకు దారితీస్తోంది. ముఖ్యంగా హీరోయిన్ ఎంపికపై నెలకొన్న ఉత్కంఠ ఇప్పుడు ముగిసే దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో కథకు కీలకమైన, భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న మహిళా పాత్ర కోసం దర్శకుడు ఎంతో జాగ్రత్తగా ఎంపిక ప్రక్రియ చేపట్టారు. మొదట ఈ పాత్ర కోసం సాయి పల్లవిని సంప్రదించినట్లు వార్తలు వచ్చినప్పటికీ, తేదీల సమస్యల కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కు దూరమైనట్లు సమాచారం. ఆ తరువాత కీర్తి సురేష్ పేరు బలంగా వినిపించగా, ఒక దశలో ఆమె ఎంపిక దాదాపు ఖాయమని కూడా ప్రచారం జరిగింది. అంతేకాకుండా శృతి హాసన్, భాగ్యశ్రీ భోర్సే, రుక్మిణి వసంత్ వంటి పలువురు నటీమణుల పేర్లు కూడా పరిశీలనలోకి వచ్చినట్లు తెలిసింది.అయితే తాజా సమాచారం ప్రకారం 'సీతారామం' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్ ఈ పాత్రకు దాదాపు ఖరారైనట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. భావోద్వేగ సన్నివేశాల్లో తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసే సామర్థ్యం ఉన్న మృణాల్, ఈ సినిమాకు పెద్ద బలం అవుతుందని చిత్రబృందం భావిస్తోంది. ఆమె ఎంపికపై అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది.

# బాలయ్య-కొరటాల చిత్రంలో విద్యాబాలన్?




నందమూరి బాలకృష్ణ హీరోగా, స్టార్ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ 'ఎన్బీకే 112' గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో కీలకమైన పాత్ర కోసం బాలీవుడ్ నటి విద్యా బాలన్‌ను సంప్రదించినట్లు సమాచారం. గతంలో 'ఎన్టీఆర్ జీవిత కథ' ఆధారంగా వచ్చిన చిత్రాల్లో బసవతారకం పాత్రలో బాలకృష్ణతో కలిసి నటించిన విద్యా బాలన్, మళ్లీ ఆయనతో తెర పంచుకోబోతుండటం విశేషంగా మారింది.సినిమాలో మాఫియా నేపథ్యంలో సాగే ఒక హై వోల్టేజ్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉండనుందని, అందులో బాలకృష్ణ మాస్ అవతారంలో కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఆ ఎపిసోడ్‌లో ఆయనకు జోడీగా విద్యా బాలన్ పాత్ర ఎంతో కీలకంగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. కథలో భావోద్వేగం, యాక్షన్ రెండూ సమానంగా మేళవించి తెరకెక్కించేందుకు దర్శకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రాన్ని యువసుధ ఆర్ట్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ అందిస్తుండగా, బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలతో ఈ సినిమాను తెరకెక్కించేందుకు చిత్రబృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# నితిన్ కొత్త సినిమా ఘనంగా ప్రారంభం



యంగ్ హీరో నితిన్ కథానాయకుడిగా రూపొందుతున్న కొత్త చిత్రం నేడు ఘనంగా ప్రారంభమైంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రారంభోత్సవ కార్యక్రమం పూజా కార్యక్రమాలతో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు చిత్ర యూనిట్ సభ్యులు హాజరై సందడి చేశారు.ఈ సినిమాతో సోము నర్రి దర్శకుడిగా పరిచయం అవుతుండగా, 'అశోకవనంలో అర్జున కళ్యాణం'తో గుర్తింపు పొందిన రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంగీతాన్ని సురేష్ బొబ్బిలి అందిస్తున్నారు.ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ నెలాఖరు నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, మే రెండో వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. కథ, నటీనటులు, సాంకేతిక బృందం కలసి ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడేలా చేస్తున్నాయి.ఇటీవలి కాలంలో వరుస విజయాలతో దూసుకెళ్తున్న సితార సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను కూడా భారీ స్థాయిలో తెరకెక్కించేందుకు సిద్ధమైంది. నితిన్‌కు మంచి కమర్షియల్ విజయాన్ని అందించేలా ఈ సినిమాను రూపుదిద్దుతున్నట్లు సమాచారం.త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఇతర నటీనటులు మరియు సాంకేతిక బృందం వివరాలను అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. మొత్తానికి, ఈ కొత్త ప్రాజెక్ట్‌తో నితిన్ మరో హిట్ సాధిస్తాడా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# నేహా శెట్టి ఫోటోలు వైరల్



యువ నటి నేహా శెట్టి తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారుతున్నాయి. గ్లామర్‌తో పాటు స్టైలిష్ లుక్‌లో కనిపించిన ఆమె చిత్రాలు అభిమానులను ఆకట్టుకుంటూ, నెటిజన్ల నుంచి విపరీతమైన స్పందనను దక్కించుకుంటున్నాయి.డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరి హీరోగా వచ్చిన 'మెహబూబా' సినిమాతో నేహా శెట్టి తెలుగు తెరకు పరిచయమైంది. ఆ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోకపోయినా, తర్వాత సిద్ధు జొన్నలగడ్డతో కలిసి నటించిన 'డీజే టిల్లు' చిత్రంతో ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా 'రాధిక' పాత్రలో ఆమె నటన, గ్లామర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి.ఆ తరువాత కొన్ని తెలుగు సినిమాల్లో నటించినప్పటికీ, పెద్ద విజయాలు మాత్రం అందుకోలేకపోయింది. కొంతకాలంగా ఆమెకు అవకాశాలు తగ్గినట్లు కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఓజీ' సినిమాలో ఒక ప్రత్యేక గీతంలో కనిపించినప్పటికీ, సినిమా నిడివి కారణంగా ఆ సన్నివేశాన్ని తొలగించినట్లు సమాచారం.తాజాగా ఆమె షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోలు ట్రెండ్ అవుతుండగా, అభిమానులు ప్రశంసలతో పాటు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.మొత్తానికి, సినిమాల్లో అవకాశాలు తగ్గినా గ్లామర్, సోషల్ మీడియా యాక్టివిటీతో నేహా శెట్టి తన క్రేజ్‌ను కొనసాగిస్తూ దృష్టిని ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో మంచి ప్రాజెక్టులతో ఆమె మళ్లీ బలంగా రీ-ఎంట్రీ ఇస్తుందా అన్నది చూడాలి.

# సొంత గడ్డపై కుప్పకూలిన బ్యాటింగ్



## - ఢిల్లీకి భారీ షాక్

**న్యూఢిల్లీ, మే 6 మన ప్రజాగళం న్యూస్ :** ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఈ సీజన్‌లో మరోసారి బ్యాటింగ్ వైఫల్యంతో నిరాశపరిచింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన కీలక పోరులో ఢిల్లీ జట్టు పూర్తిగా తడబడింది. చెన్నై బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు ఢిల్లీ బ్యాట్స్‌మెన్లు చేతులెత్తేసి కేవలం 155 పరుగులకే పరిమితమయ్యారు. దీంతో సొంత మైదానంలోనే ఓటమిని చవిచూసిన ఢిల్లీ, ప్లేఆఫ్స్ ఆశలను మరింత క్లిష్టం చేసుకుంది.ఈ సీజన్ మొత్తాన్ని పరిశీలిస్తే, పవర్‌ప్లేలో ఢిల్లీ ప్రదర్శన అత్యంత దారుణంగా మారింది. మొదటి ఆరు ఓవర్లలోనే వరుసగా వికెట్లు కోల్పోతూ జట్టు ఒత్తిడిలో పడుతోంది. ఇప్పటివరకు పవర్‌ప్లేలోనే 21 వికెట్లు కోల్పోవడం ఢిల్లీ టాప్ ఆర్డర్ బలహీనతను స్పష్టంగా చూపిస్తోంది. ఒక్కో వికెట్‌కు సరాసరి 23.85 పరుగులే రావడం, ఓవర్‌కు 8.35 రన్‌రేట్ మాత్రమే నమోదు కావడం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియజేస్తోంది. అంతేకాకుండా దాదాపు సగం బంతులు డాట్ బాల్స్ కావడం జట్టుపై మరింత ఒత్తిడిని పెంచుతోంది.సొంత మైదానం అయినప్పటికీ ప్రేక్షకుల మద్దతు కూడా పూర్తిగా లభించలేదు. చెన్నై అభిమానుల అధిక సంఖ్యలో హాజరుతో స్టేడియంలో పసుపు జెండాలు ఎగిరిపోతుండగా, ఢిల్లీ ఆటగాళ్లు మానసికంగా ఒత్తిడికి గురైనట్లు కనిపించారు. ఈ ప్రభావం వారి బ్యాటింగ్‌పై స్పష్టంగా పడింది.టాప్ ఆర్డర్ పూర్తిగా విఫలమైన సమయంలో సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. ఇద్దరూ కలిసి ఇన్నింగ్స్‌ను కాస్త స్థిరపరిచి స్కోరును 150 దాటించారు. అయితే వారి పోరాటం జట్టుకు విజయాన్ని అందించేందుకు సరిపోలేదు. మరోవైపు చెన్నై బౌలర్లు కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేస్తూ ఢిల్లీ బ్యాటింగ్‌ను పూర్తిగా నియంత్రించారు.ఈ ఓటమితో ఢిల్లీ క్యాపిటల్స్ పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ కీలకంగా మారనుంది. ముఖ్యంగా పవర్‌ప్లేలో బ్యాటింగ్ తీరు మార్చుకోకపోతే, రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే ఫలితం పునరావృతం అయ్యే ప్రమాదం ఉందని క్రికెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# ఓపెనర్ల పోరే గెలుపు నిర్ణయం..

## - సన్‌రైజర్స్ పంజాబ్ మ్యాచ్‌కు వెట్టోరి వ్యూహాలు



**హైదరాబాద్, మే 6 మన ప్రజాగళం న్యూస్ :** సన్‌రైజర్స్ హైదరాబాద్ మరియు పంజాబ్ కింగ్స్ మధ్య జరగనున్న కీలక పోరుకు ముందు సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డానియల్ వెట్టోరి తన వ్యూహాలను వెల్లడించారు. ప్లేఆఫ్స్ పోటీలో నిలవాలంటే ఈ మ్యాచ్ అత్యంత కీలకమని పేర్కొంటూ, ముఖ్యంగా తొలి ఆరు ఓవర్లలోనే మ్యాచ్ గెలుపోటములు నిర్ణయమవుతాయని అభిప్రాయపడ్డారు.ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఓపెనింగ్ జోడీలదే కీలక పాత్రగా ఉండబోతోందని ఆయన చెప్పారు. సన్‌రైజర్స్ తరఫున ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ దూకుడు ఆటతో ప్రత్యర్థులపై ఒత్తిడి తెచ్చే సామర్థ్యం కలిగి ఉండగా, పంజాబ్ జట్టులో ప్రభసిమ్రన్ సింగ్, శిఖర్ ధావన్ లేదా జానీ బెయిర్‌స్టో వంటి ఓపెనర్లు మ్యాచ్‌ను ఒక్కసారిగా మలుపుతిప్పగలరని హెచ్చరించారు. అందుకే వీరిని వీలైనంత త్వరగా అవుట్ చేయడంపైనే తమ బౌలర్లు దృష్టి సారిస్తారని చెప్పారు.ఇక సన్‌రైజర్స్ వ్యూహంపై మాట్లాడుతూ, పవర్‌ప్లేలోనే భారీ స్కోరు నమోదు చేసి మ్యాచ్‌పై పట్టు సాధించడమే లక్ష్యమని తెలిపారు. పంజాబ్ బౌలింగ్ దాడిలో ఉన్న కగిసో రబాడ, అర్ష్‌దీప్ సింగ్ వంటి పేసర్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. వేగంగా పరుగులు సాధిస్తూ వికెట్లు కోల్పోకుండా తొలి ఓవర్లను ఉపయోగించుకోవడం ఎంతో కీలకమని పేర్కొన్నారు.గత రికార్డులను పరిశీలిస్తే ఈ రెండు జట్ల మధ్య పోటీ ఎప్పుడూ ఉత్కంఠభరితంగానే సాగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుని భారీ స్కోరు నమోదు చేయాలని భావించే అవకాశం ఉంది. మొత్తానికి పవర్‌ప్లేలో ఏ జట్టు ఆధిపత్యం ప్రదర్శిస్తుందో, ఆ జట్టుకే విజయం దగ్గరవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# థామస్ కప్ హీరోలకు నిరాశ

## - గౌరవం దక్కలేదంటూ సాత్విక్ ఆవేదన




**న్యూఢిల్లీ, మే 6 మన ప్రజాగళం న్యూస్ :** భారత బ్యాడ్మింటన్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి -- చిరాగ్ శెట్టి స్వదేశంలో ఎదురైన చేదు అనుభవాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. థామస్ కప్‌లో దేశానికి గౌరవం తీసుకువచ్చినా, తిరిగి భారత్‌కు చేరుకున్నప్పుడు కనీస గుర్తింపు కూడా దక్కలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సమావేశంలో మాట్లాడిన సాత్విక్, ఎయిర్‌పోర్ట్‌లో తమకు ఎలాంటి స్వాగతం లభించలేదని తెలిపారు. "మేము జట్టు జెర్సీలతో వచ్చినా ఎవరూ గుర్తుపట్టలేదు. క్రికెట్, రాజకీయాలపైనే అందరి దృష్టి ఉంది. 'బాగా ఆడారు' అని చెప్పే ఒక్క మాట కూడా వినిపించలేదు" అని అన్నారు.అంతేకాకుండా, ప్రపంచ స్థాయి ఆటగాళ్లు హెచ్ ఎస్ ప్రణయ్, కిదాంబి శ్రీకాంత్ ఎయిర్‌పోర్ట్ బయట సాధారణంగా క్యాబ్‌ల కోసం ఎదురుచూసిన దృశ్యం తనను కలచివేసిందని చెప్పారు. దేశానికి ప్రతిష్ట తెచ్చిన ఆటగాళ్లకు కనీస సౌకర్యాలు కూడా లభించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.ఈ అనుభవాల నేపథ్యంలో సాత్విక్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. "మాకు కోట్లు అవసరం లేదు. కనీసం ఒక చిన్న పిల్లవాడు వచ్చి మీ ఆట బాగుందని చెబితే చాలు. కానీ ఇక్కడ ఆ సంస్కృతి లేదు. అందుకే నా పిల్లలను ఈ ఆట వైపు రానివ్వను" అంటూ భావోద్వేగంగా స్పందించారు.ఇక సోషల్ మీడియాలో జరిగే ట్రోలింగ్‌పైనా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలిచినప్పుడు పట్టించుకోని వారు, ఓడినప్పుడు మాత్రం తీవ్ర విమర్శలు చేస్తారని అన్నారు. వ్యక్తిగత విషయాలను కూడా లాగుతూ ట్రోల్ చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికే 'ఎక్స్' వేదికను వదిలేశానని, త్వరలో ఇన్‌స్టాగ్రామ్‌ను కూడా విడిచిపెట్టాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.చిరాగ్ శెట్టి కూడా ఇదే భావన వ్యక్తం చేస్తూ, దేశం కోసం ఆడే ఆటగాళ్లకు తగిన గుర్తింపు లేకపోవడం బాధాకరమని అన్నారు. పనికిమాలిన వినోద వీడియోలకు ఉన్న ఆదరణ, క్రీడాకారులకు దక్కడం లేదని విమర్శించారు.ఈ వ్యాఖ్యలు భారతదేశంలో క్రికెట్‌కు బయట ఉన్న క్రీడల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని మరోసారి బయటపెట్టాయి. క్రీడా సంస్కృతి మారాల్సిన అవసరాన్ని ఈ సంఘటన స్పష్టంగా తెలియజేస్తోంది.

# ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ షెడ్యూల్ విడుదల..

## - ఫైనల్ వేదిక మార్పు వెనుక కారణాలివే




**న్యూఢిల్లీ, మే 6 మన ప్రజాగళం న్యూస్ :** ఐపీఎల్ 2026 సీజన్ చివరి దశకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి అధికారికంగా ప్రకటించింది. మార్చి 28న ప్రారంభమైన ఈ టోర్నీ, మే 31న జరిగే గ్రాండ్ ఫైనల్‌తో ముగియనుంది. అయితే ఈసారి ఫైనల్ వేదికలో కీలక మార్పు చోటుచేసుకుంది.గత సీజన్ విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హోమ్ గ్రౌండ్ అయిన ఎం.చిన్నస్వామి స్టేడియంలో ఫైనల్ జరగాల్సి ఉన్నప్పటికీ, అనూహ్య కారణాలతో వేదికను మార్చి అహ్మదాబాద్‌కు తరలించారు. చివరి మ్యాచ్ ఇప్పుడు నరేంద్ర మోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.ఈ సీజన్ ప్లేఆఫ్స్ షెడ్యూల్ ప్రకారం, మే 26న క్వాలిఫైయర్-1 మ్యాచ్ హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరగనుంది. మే 27న ఎలిమినేటర్, మే 29న క్వాలిఫైయర్-2 మ్యాచ్‌లు న్యూ ఛండీఘర్ వేదికగా నిర్వహిస్తారు. అన్ని ప్లేఆఫ్స్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే సౌకర్యాన్ని కూడా కల్పించారు.బెంగళూరు నుంచి ఫైనల్ వేదిక మార్పుకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నట్లు సమాచారం. టికెట్ల కేటాయింపుపై ఏర్పడిన వివాదం ఒక కారణంగా నిలవగా, భద్రతా అంశాలు మరో ముఖ్య కారణంగా మారాయి. గతంలో జరిగిన సంఘటనల నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రేక్షకులు హాజరయ్యే ఫైనల్‌ను నిర్వహించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని భావించి, బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది.ఇక అహ్మదాబాద్‌కు ఇది వరుసగా నాలుగోసారి ఐపీఎల్ ఫైనల్ ఆతిథ్యం ఇవ్వనున్న సందర్భం. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా పేరుగాంచిన నరేంద్ర మోదీ స్టేడియం లక్ష మందికి పైగా ప్రేక్షకులను ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యంతో ఉండటం వల్లే బీసీసీఐ మళ్లీ అదే వేదికను ఎంపిక చేసింది.మొత్తానికి, మే 31న జరగనున్న ఫైనల్ మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సీజన్‌లో ఏ జట్టు కిరీటాన్ని సొంతం చేసుకుంటుందో అన్న ఉత్కంఠ రోజురోజుకూ పెరుగుతోంది.